జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ గురువారం 12 ఫిబ్రవరి 2026 సంపుటి : 01 సంచిక : 21 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## భారతమాతను మోదీ సర్కార్ అమ్మేసింది

- హోల్‌సేల్‌గా అమెరికాకు సరెండర్
- లోక్‌సభలో రాహుల్ గాంధీ
- లోక్‌సభలో అమెరికా, భారత్ ట్రేడ్ డీల్‌పై రాహుల్ గాంధీ విమర్శలు
- ఒప్పందంలో అమెరికా ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపణలు
- కేంద్రం తీరుపై కాంగ్రెస్ అగ్రనేత ఘాటు వ్యాఖ్యలు

# 20 నెలల పాలన.. 60 విజయాలు



- కూటమి నేతలకు జాబితా ఇచ్చిన సీఎం చంద్రబాబు
- ఎన్డీఏ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు సమావేశం
- 20 నెలల పాలనలో సాధించిన విజయాలను వివరించిన సీఎం
- విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగతి సాధించామన్న చంద్రబాబు
- ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు పిలుపు
- 60 ప్రధాన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల జాబితా విడుదల

**అమరావతి**

ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. గడిచిన 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగమిస్తోందని, ప్రతి రంగంలోనూ వృద్ధి నమోదైందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకుంటూ అతి తక్కువ కాలంలోనే ప్రజలు మెచ్చే పాలన అందించామని - మిగతా3లో



## గ్రూప్-1లో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు

- గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు
- అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటుకు ఆదేశం
- పత్రాలు తారుమారు చేశారా అనేదాన్ని ఫోరెన్సిక్ నిపుణులతో నిర్ధారించాలని వెల్లడి

**అమరావతి**

గ్రూప్-1 ప్రధాన పరీక్షా పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జవాబుపత్రాల మూల్యాంకనంలో జరిగిన అక్రమాలను నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. అడిషనల్ డీజీ స్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని స్పష్టం చేసింది. మార్చి 16 లోపు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. గ్రూప్-1 పరీక్షా పత్రాల - మిగతా3లో



## భారీ ఉగ్ర కుట్ర భగ్నం

- పాక్ ప్రేరేపిత ఉగ్రవాది అరెస్ట్
- పంజాబ్, ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో దాడులకు ప్లాన్
- ఐఈడీ, పిస్టల్, మందుగుండు సీజ్
- పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉగ్రవాది సహకారంతో నిందితుడు భారత్‌లో ఉగ్రదాడులకు ప్రణాళిక రచించాడని దర్యాప్తులో గుర్తింపు

## 'వాయు శక్తి-2026'లో ఆపరేషన్ సిందూర్ విన్యాసాలు



- ఆపరేషన్ సిందూర్‌లో రాఫెలే హీరో, మరిన్ని మల్టీ రోల్ యుద్ధ విమానాలు కొంటాం: వాయుసేన
- ఎయిర్ మార్షల్ నగేష్ కపూర్ వెల్లడి

# ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్‌కి ఆమోదం



- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- 24 అజెండా అంశాలకు ఆమోదం
- నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం

**అమరావతి**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరుగుతున్న మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం తెలిపారు. భూములు బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్‌లో ఆమోదం లభించింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో 1000 చ.గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో 6 నెలలు పొడిగిస్తూ అనుమతించింది. - మిగతా3లో



## కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా భారత్ బంద్

- బ్యాంకులు, స్కూల్స్, కాలేజీలు తెరిచే ఉంటాయా?
- కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కార్మిక, కర్షక విధానాలకు వ్యతిరేకంగా భారత్ బంద్
- సమ్మెకు పిలుపునిచ్చిన కార్మిక సంఘాలు
- 30కోట్ల మంది పాల్గొనే ఛాన్స్
- కేరళ, ఒడిశా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో భారత్ బంద్ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం
- ఈ భారత్ బంద్ వల్ల బ్యాంకులు, పాఠశాలలు, కళాశాలలు, రవాణా సేవలు ప్రభావితం అయ్యే ఛాన్స్

వివరాలు 2లో..

# రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడింది

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఏపీ గవర్నర్ ప్రసంగం
- ఉభయ సభలను ఉద్దేశించి బడ్జెట్ సమావేశాల తొలిరోజు ప్రసంగం
- రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి
- తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు పెరిగిందని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ పాలనపై 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడి



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ జాగ్రత్తతో కూడిన ప్రాధాన్యతలు, సంస్కరణల ద్వారా రాష్ట్రం వృద్ధి పథంలోకి తిరిగి వస్తోందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసిందని, అన్ని రంగాల్లోనూ స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన - మిగతా3లో



## దేశం అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతోంది

- లోక్‌సభలో రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఫైర్
- అమెరికా ప్రభుత్వానికి భారత్ తల్గొగ్గింది
- ఆ పార్టీ నేతలు ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు
- భారత్-అమెరికా దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మాత్రమే మేలు చేసేలా ఉందనేందుకు ఆధారాలు చూపాలి

# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి



- ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో అభివృద్ధి సాధ్యమని స్పష్టం
- ప్రభుత్వ విజయాలను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలి.. సభకు తప్పనిసరిగా హాజరుకావాలి
- కేంద్రం సహకారంతోనే పోలవరం, అమరావతి, స్టీల్ ప్లాంట్ వంటివి గాడిన పడ్డాయి
- విభేదాలుంటే అంతర్గతంగా చర్చిద్దామని పవన్ పిలుపు
- వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి: మూడు పార్టీలకు పవన్ కల్యాణ్ సూచన
- చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం
- వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన
- హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూస్తోందని ఆరోపణ

**అమరావతి**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని, అప్పుడే గుజరాత్ తరహాలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో, అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అసెంబ్లీ - మిగతా3లో

# 20 నెలల పాలన.. 60 విజయాలు..

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు అన్నారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

1. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం.
2. స్త్రీ శక్తి: 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.1,532 కోట్లు ఖర్చు.
3. దీపం 2 పథకం: 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత, రూ.2,891 కోట్లు వ్యయం.
4. అన్నదాత సుఖీభవ: 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున సాయం. రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ.
5. ఎన్టీఆర్ భరోసా: నెలకు 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం.
6. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం.
7. మత్స్యకార భరోసా: ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు.
8. నేతన్నలకు ఉచిత విద్యుత్: మరమగ్గాలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. లక్షకు పైగా కుటుంబాలకు లబ్ధి.
9. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 సాయం. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి.
10. అన్న క్యాంటీన్లు: 113 నియోజకవర్గాల్లో 205 క్యాంటిన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు.
11. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్.
12. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, అన్ని వర్గాలకు సమన్యాయం.
13. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం.
14. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం.
15. అర్చకులకు వేతనం రూ.15,000కు పెంపు. నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం.
16. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం.
17. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.12,500కు పెంపు.
18. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.
19. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు. బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు.
20. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. చెత్తపన్ను రద్దు.
21. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, రూ.3,000 కోట్లతో నూతన రహదారులు.
22. కొత్తగా 25 పారిశ్రామిక పాలసీలు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు.
23. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు.
24. 14 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం, 8.36 లక్షల ఉద్యోగాలు.
25. విశాఖలో రూ.1.25 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు.
26. అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన. విశాఖలో టీసీఎస్ ప్రారంభం.
27. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన.
28. తిరుమల సహా ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు.
29. విశాఖలో యోగాంధ్ర, కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ విజయవంతం.
30. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు, పేదలకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు.
31. గ్రామ సభల ద్వారా 3 వేల పనులకు శ్రీకారం, పంచాయతీలకు నిధుల విడుదల, అమరజీవి జలధార పథకం.
32. విద్యా వ్యవస్థలో మార్పులు, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం.
33. గేట్స్ ఫౌండేషన్, టాటాలతో సంజీవని ప్రాజెక్టు, యూనివర్సల్ హెల్త్ పాలసీ ప్రతిపాదన.
34. విద్యుత్ చార్జీల పెంపు లేదని ప్రకటన, ట్రూ అప్ భారాన్ని భరిస్తున్న ప్రభుత్వం.
35. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతానికి చేరిక.
36. పేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తుల స్వీకరణ, 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు.
37. ఉచిత ఇసుక పథకం అమలు, నాలా యాక్ట్ రద్దు.
38. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్.
39. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టేందుకు ఈగల్ టాస్క్ ఫోర్స్.
40. మన మిత్ర ద్వారా వాట్సప్ గవర్నెన్స్‌తో 921 సేవలు.
41. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ.
42. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆస్కారం.
43. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనుల ప్రారంభం.
44. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల కేంద్ర సాయం.
45. 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, నిధుల సద్వినియోగం.
46. రాష్ట్రానికి రూ.1 లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే, రైల్వే ప్రాజెక్టులు.
47. కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటుతో మొత్తం 28 జిల్లాలు.
48. మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ.
49. రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో రైతులకు రూ.8,120 కోట్లు జమ.
50. మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో వివిధ పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం.
51. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు.
52. సాగునీటి ప్రాజెక్టులకు 20 నెలల్లో రూ.23,793 కోట్ల ఖర్చు.
53. హంద్రీనీవా పనులు పూర్తి చేసి సీమకు 43 టీఎంసీల తరలింపు.
54. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.571 కోట్లు వ్యయం.
55. శరవేగంగా పోలవరం నిర్మాణం, 2027 పుష్కరాలకు ప్రారంభం.
56. తుంగభద్ర గేట్ల మరమ్మతులకు ఏపీ వాటాగా రూ.55 కోట్లు.
57. రూ.610 కోట్లతో వివిధ ప్రాజెక్టుల మరమ్మతులు, రూ.878 కోట్లతో కాలువల నిర్వహణ.
58. 6,047 సాగునీటి సంఘాలకు ఎన్నికలు.
59. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రం మీదుగా 3 హై స్పీడ్ రైల్ కారిడార్లు. 60. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు సంక్షేమ ఫలాలు.

# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి

-మొదటిపేజీ తరువాయి

కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. "గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

### ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు

ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. "అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా సభను నడుపుదాం" అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుంది

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు.

### కూటమి ధర్మానికి కట్టుబడి ఉందాం: పవన్ కల్యాణ్

ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

### వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి

వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు. అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు. మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు. అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేది ముఖ్యమని అన్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి, తాను ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేసినట్లు చెప్పారు. అందుకే తమను కలిసిన ప్రతి సంస్థకు ముఖ్యమంత్రి క్లుప్తంగా ఏడు నిమిషాల్లోనే విషయం చెప్పి ముగించేవారని గుర్తు చేసుకున్నారు. అందుకే తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కలవగలిగారని అన్నారు. శాసనసభలో కూడా సభ్యులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

# ఆ ప్రాంతాలు.. ఇక సూపర్

**నెల్లూరు :** రాష్ట్రంలో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకు రైల్వే లైన్లను 4 వరుసలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మార్గంలో రైల్వే లైన్లు పెరగడం ద్వారా సరకు రవాణా వేగవంతంగా చేయవచ్చు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 774 రైల్వే లెవల్ క్రాసింగ్ల వద్ద ఆర్వోబీ, ఆర్‌యూబీలను నిర్మించి, రైల్వే గేట్లు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హైదరాబాద్- అమరావతి-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు వంటి బుల్లెట్ రైలు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లడం వల్ల ఏపీకి భారీ ప్రయోజనం చేకూరుతుందని సీఎం చంద్రబాబు దీమా వ్యక్తం చేశారు. రైల్వేతో పాటు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సైతం నిధుల కొరత ఉన్న కారణంగా, అందుకు అవసరమైన భూసేకరణపై కలెక్టర్లు ఫోకస్ చేయాలని సూచించారు. గడువులోగా భూములు సేకరించేందుకు ప్రయత్నించాలని, తమకు సంబంధం లేదు అనేలా కలెక్టర్లు వ్యవహరించకూడదని మంత్రులు, కార్యదర్శుల సదస్సులో



సీఎం చంద్రబాబు సూచించారుప్రస్తుతం ఉత్పత్తుల రవాణా ఖర్చు సగటున 14 శాతంగా ఉందని, దీనిని 7 నుంచి 8 శాతానికి తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీలో ప్రస్తుతం 400 లక్షల టన్నుల ఉద్యాన పంటలు ఉత్పత్తి అవుతుండగా, రాబోయే ఐదేళ్లలో దీనిని 1,000 లక్షల టన్నులకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అనంతపురం నుంచి అరటిపండ్ల రవాణా తరహాలోనే అన్ని రకాల పంటల ఎగుమతుల కోసం మెరుగైన లాజిస్టిక్స్ సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. అలాగే సీ ప్లేన్ల నిర్వహణలో ఏపీ దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని భారీగా తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం యూనిట్‌కు రూ. 5.18 ఉన్న వ్యయాన్ని ఎలాగైనా సరే రూ. 4 లోపు (రూ. 3.90) తీసుకురావడమే లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి, స్టోరేజీ, డిస్ట్రిబ్యూషన్ అన్నీ ఒకే దగ్గర ఉండేలా నూతన విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ట్రూడౌన్ ద్వారా వినియోగదారుడికి ప్రయోజనం దక్కేలా చూస్తామన్నారు. గతంలో నీటి కొరత, విద్యుత్ కొరత అధికంగా ఉండేది. ఇప్పుడు వాటిని అధిగమించామన్నారు. పర్యావరణ హితం కోసం ఆర్టీసీలో 1,000 విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నామని, పీఎం కుసుమ్, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. భూగర్భ జలాలు ఒక్క మీటరు పెరగడం ద్వారా మనకు రూ.4 వేల కోట్ల వరకు ఆదా అవుతుందని తెలిపారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా, నిర్లక్ష్యం లేకుండా కలెక్టర్లు, అధికారులు పనిచేసి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలన్నారు.

## గ్రూప్-1లో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

మూల్యాంకనంపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై దాఖలైన అప్పీల్ పిటీషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మూల్యాంకనంలో అక్రమాలను తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో సిట్ బృందం ఏర్పాటు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. దర్యాప్తు జరిపేటప్పుడు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో వినియోగించిన బార్ కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లు, వాటి వివరాలు ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయో? లేదో అనే విషయాన్ని విశ్లేషించాలని స్పష్టం చేసింది.

ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వారందరినీ ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని సీఎస్‌కు స్పష్టం చేసింది. మార్చి 16 లోపు గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై సిట్ నివేదికను కోర్టుకు సమర్పించాలని సూచించింది.

### 2018లో గ్రూప్-1 నోటిఫికేషన్

2018లో అప్పటి ప్రభుత్వం 169 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా 2019లో పరీక్షలను నిర్వహించారు. 2021లో పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. జవాబుపత్రాలను డిజిటల్ వాల్యూషన్ చేశారని నోటిఫికేషన్ ప్రకారం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు 2021లో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్‌పై విచారించిన న్యాయస్థానం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలతో ఏపీపీఎస్సీ 2022లో మాన్యువల్‌గా మూల్యాంకనం జరిపిన తర్వాత ఫలితాలను విడుదల చేసింది. గ్రూప్-1 ప్రధాన పరీక్షా జవాబు పత్రాలను హ్యాయ్ ల్యాండ్‌లో ఒకసారి, వేరే ప్రాంతంలో మరోసారి మూల్యాంకనం జరిపారని దీనివల్ల తాము అనర్హులు అయ్యామని పలువురు అభ్యర్థులు 2022లో హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.

### 2024 మార్చి 13న కీలక తీర్పు

ఈ వ్యాజ్యాలపై హైకోర్టు సింగిల్ జడ్జి విచారణ జరిపింది. ఈ దశలో ఇంటర్వ్యూలను నిలువరించలేమన్న న్యాయస్థానం ఇంటర్వ్యూ నిర్వహించేందుకు అనుమతినిచ్చింది. ఇంటర్వ్యూలో సెలక్ట్ అయిన వారిని ఉద్యోగాల్లో నియమించాలని కోర్టు సూచించింది. నియామకాలు జరిపే సమయంలో అభ్యర్థులు కోర్టు తుది తీర్పుకు లోబడే ఉండాలంటూ అండర్ టేకింగ్ లెటర్ తీసుకోవాలని ఏపీపీఎస్సీని ఆదేశించింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాలు చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలు పొందిన వారు, పొందని వారు ధర్మాసనం ముందు వేర్వేరుగా అప్పీళ్లు వేశారు. 'అప్పీళ్లలో' ఉద్యోగాలకు ఎంపికన అభ్యర్థులు కొందరు దాఖలు చేసిన 'అనుబంధ పిటిషన్లపై' హైకోర్టులో వాదనలు ముగిశాయి. మాన్యువల్ మూల్యాంకనంలో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

## ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్‌కి ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరుచుకున్న అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకూ అనుమతికి క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని సర్వే నెం.29/8లోని 3.84 ఎకరాల భూమిని "కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం" కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ(చీ=జుణజూ్రా)కి కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదించనుంది. నంద్యాల జిల్లా సంజామల మండలం నోస్సం గ్రామంలో 1500 ఎకరాలు భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం ఎన్‌ఆర్‌ఈడీసీఏపీకి కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదించనుంది.

విశాఖపట్నం ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో 18.57 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయింపుపై మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ఏపీఎస్‌డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. డీఎస్‌డబ్ల్యూఎస్ (సవరణ) బిల్లు 2026ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అమరావతి మెరినా అభివృద్ధికి (పీపీపీ మోడల్) 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన, టెండర్లకు ఆహ్వానించింది. పీఎంఏవై గ్రామీణ్ 2.0లో యూనిట్ ఖర్చు రూ.2 లక్షల 39 వేలుగా నిర్ణయించి క్యాబినెట్ అంగీకారం తెలపనుంది. రామాయపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్ రుణ పునర్వినియోగం, రాష్ట్ర హామీ, కంఫర్ట్ లెటర్ జారీ తదితర అంశాలపై మంత్రివర్గం చర్చించింది. ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురణకు ఏడాదికి 4 అర్హత తేదీలను కల్పించేందుకు సవరణ బిల్లుకు కేబినేట్ ఆమోదించింది. యాగంటి పీఎస్పీ (1000 ఎండబ్ల్యూ), రాజుపాలెం పీఎస్పీ (800 ఎండబ్ల్యూ) ప్రాజెక్టులను ఏపీ జెన్కో స్వతంత్రంగా అమలు చేయడానికి ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపి ట్రాన్స్‌కోలో కడప జోన్ పరిపాలన కోసం అసిస్టెంట్ సెక్రటరీ పోస్టు సృష్టి ప్రతిపాదనకు ఆమోదం తెలపనుంది. సుజ్లాన్ & యాక్సిస్ సంస్థల అభ్యర్థన మేరకు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల అమలు గడువును మరో 2 సంవత్సరాలు పొడిగిస్తూ మంత్రివర్గం నిర్ణయించింది.

## రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడింది

-మొదటిపేజీ తరువాయి

ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు తమ ప్రభుత్వానికి అప్పగించారని గవర్నర్ గుర్తుచేశారు. "గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి తీవ్ర అసమతుల్యతలను సృష్టించింది. అనేక రంగాల్లో గణనీయమైన అప్పులు పేరుకుపోయాయి. అయినా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, రుణ వ్యయాలను తగ్గించడానికి, విశ్వసనీయతను తిరిగి సంపాదించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన వివరించారు. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ తెలిపారు. "2025-26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (+ూణూ) గత ఏడాది రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 10.75 శాతం నామమాత్రపు వృద్ధి రేటును సూచిస్తోంది. రాష్ట్ర తలసరి ఆదాయం గతేడాది రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగింది. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి సాధించాం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టును పట్టాలు తప్పించడం, విద్యుత్ రంగం విధ్వంసం, సహజ వనరుల దుర్వినియోగం, అవినీతిమయమైన ఎక్సైజ్ విధానాలు, శాంతిభద్రతల క్షీణతతో పాటు భవిష్యత్ రాజధాని అమరావతిని నాశనం చేసే లక్ష్యంతో చేసిన మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించామని, క్రమంగా పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని 'సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన'దిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పరివర్తన యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన బలంపై విశ్వాసంతో, ఐక్య లక్ష్యంతో ఏపీ ముందుకు సాగుతోందని, ప్రతి పౌరుడూ గౌరవంగా, అవకాశాలతో జీవించే భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# సి ఏ ఓ రామాంజన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి న్యూస్ :** గత రెండు రోజులుగా దిగువ అహోబిలం దేవాలయం వద్ద కోనేరు,స్వచ్ఛ భారత్ (శ్రమదానం) చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామాంజన్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ క్రమంలో దేవాలయ సిబ్బంది,ప్రజ్ఞ డిగ్రీ కళాశాల విద్యార్థులు, మరియు అనంత డిగ్రీ కళాశాల విద్యార్థులు, దాదాపు అందరూ 180 మంది శ్రమదానం లో పాల్గొన్నారు . డా.గంగన్న అధ్యాపకులు సమాజ సేవకులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, సమాజం లో సేవతో పాటు సమాజం లో మంచి పేరు తెచ్చుకొని, తల్లిదండ్రులకు కూడా సేవ చేసినప్పుడే మీకు మంచి గుర్తింపు వుంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో అనంత డిగ్రీ కళాశాల యాజమాన్యం రామసుబ్బారెడ్డి, దేవాలయం ఆఫీస్ శివ, సునిల్, నాగేంద్ర , సురేష్, నర్సింహులు, అనిల్, శేఖర్ , శ్రీనివాసులు,క్రిష్ణి, సురేంద్ర , నిఖిల్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు.aiftu సమ్మెను జయప్రధం చేయండ్డి




**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి (ఫిబ్రవరి = 11 ) (విలేఖరి .భాస్కర్ ) :** ఫిబ్రవరి 12 అనగా నేడు సిఐటియు మరియు ఖఇటిఐ ,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా నేడు ఉదయం10 గంటలకు కోవెలకుంట్ల పట్టణంలోని మదిగేడు టర్నింగ్ నుండి ర్యాలీ ప్రారంభమై గ్రామపంచాయతీ సర్కిల్ నందు నిరసన తెలిపి ఎస్బిఐ రోడ్డు మీదగా సంత మార్కెట్ వరకు 500 మందితో ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది. కావున కార్మిక సోదరులు, ప్రజాసంఘాల నాయకులు, రైతులు ,వ్యవసాయ కూలీలు, కుల సంఘాలు, విద్యార్థి యువజనసంఘాలు,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఈ సార్వత్రిక సమ్మెల్లో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియూగా ఉద్యోగ ,ఉపాధ్యాయ, కార్మిక సోదరులను కోరుతున్నాము.ఈ కార్యక్రమం లో జ్వాలీ సుధాకర్ తో పాటు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు

# రిసర్వే రైతులు రెవెన్యూ అధికారుల కు సహరించండి

**- మరుట్ల సచివాలయం సర్వేయర్ వేల్పుల హరినాథ రెడ్డి**

మరుట్ల గ్రామమునకు సంబంధించి రీసర్వే క్రింద తెలుపబడిన సర్వే నంబర్లకు సర్వే టీం హాజరు అయి సర్వే చేయుదురు. అనగా 12/02/2026.361,362సర్వే నంబర్లకు గ్రౌండ్ ట్రుతింగ్ జరుగుతుంది. కావున ఈ సర్వే నంబర్లకు సంబంధించిన రైతులు వారి పొలాల వద్దకు వచ్చి హద్దులు చూపించవలసినదిగా కోరడమైనది.రైతులు అందరు పొలం వద్దకు వచ్చినప్పుడు గ్రామ సర్వే టీమ్ కు కచ్చితంగా ఈ క్రింద డాక్యుమెంట్స్ అంద చేయాలి ...

1) పట్టాదారు పాసుపుస్తకాలు నకలూ
2) అసైన్మెంట్ ఐ. పట్టా నకలు
3) భూమికి సంభందించి ఏవైనా రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకులు
4) మీ ఫోటో
5) మీ ఆధార్ కార్డు
6) మీ ఫోన్ నెంబర్
7) మీ కులం వివరాలు
8) ఒకవేళ మీ భూమి చుక్కలు భూమి ఐ ఉండి గతంలో చీజు వచ్చి ఉంటే వాటి నకలు, చీజు రాకుంటే =ఉ జుణ్, జుజ(1956 నుండి 2025) రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకలు కచ్చితంగా ఇవ్వాలి.
9) ఒకవేళ పట్టాదారు మరణించిన, వారి యొక్క మరణ ధృవీకరణ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వవలెను, తదుపరి వారి వారసుల పేరు మీద మార్పుటకు అని కూడేరు మండల రెవెన్యూ అధికారులు పత్రిక విలేకరులకు తెలిపారు.

# తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలి

**బిసి రాజారెడ్డి**



**కోవెలకుంట్ల (బనగా న పల్లె )(ప్రజా జ్యోతి ఫిబ్ర వరి = 11)(యస్ . భాస్కర్ విలేఖరి ) :** జన్మనిచ్చిన తల్లి దం డ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువుల పట్ల ఎప్పటికీ గౌరవ మర్యా దలతో మెలగాలని బన గానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బుధవారం బనగానపల్లె రవ్వలకొండలో శ్రీశ్రీ శ్రీ హట్టి మునిస్వామి ఆశ్రమం నందు ఆధ్యాత్మిక సభ వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా భగవద్గీత ప్రవచకులు గురూజీ వి.రామశేషయ్య గారి జన్మదిన సందర్భంగా బిసి రాజారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మునిస్వామి గారి చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. మానవ జీవితం ఎంత ఉన్నతమైనదన్నారు. ప్రతీఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగుతూ సమాజానికి మేలు జరిగే పనులు భాగస్వాములు కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానవసేవే మాధవసేవ అని మనకు ఉన్నంతలోని లేని వాళ్లకు సాయం చేసే గుణాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. గురూజీ రామశేషయ్య గారి భగవద్గీత ప్రవచనాల ప్రజలకు మరింత చేరువయ్యేలా యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే బిసి రాజారెడ్డి సేవలను గురూజీ రామశేషయ్య, దొంత వెంకటేశ్వర్లు, గీత రామ సుబ్బారెడ్డి తదితరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధికి బలమైన భుజం

**,పాలకొల్లులో వెలుగొందుతున్న సంధ్యా మెరైన్స్ ప్రత్యేక కథనం**





**పాలకొల్లు ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పరిధిలో పరిశ్రమల వృద్ధికి ప్రతీకగా నిలుస్తున్న సంధ్యా మెరైన్స్, గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక ఆధారంగా మారింది. ఆక్వాకల్చర్ రంగంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో ముందుకు సాగుతున్న ఈ సంస్థ, స్థానిక యువతకు ఉపాధి కల్పనలో విశిష్ట స్థానాన్ని సంపాదించింది.

**ఉపాధి -- ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా.:** సంధ్యా మెరైన్స్‌లో రొయ్యల శుద్ధి, గ్రేడింగ్, ప్యాకింగ్, కోల్డ్ స్టోరేజ్ నిర్వహణ వంటి విభాగాల్లో వందలాది మంది మహిళలు, యువకులు పనిచేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మహిళలకు స్థిరమైన ఉపాధి లభించడం గమనార్హం. కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ స్వయం ఆదాయం సంపాదించే అవకాశం కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు సంస్థ బలమైన మద్దతు ఇస్తోంది.

**నాణ్యత -- సంస్థ విజయానికి మూలాధారం.:** అంతర్జాతీయ మార్కెట్లలో విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే కఠిన ప్రమాణాలు అవసరం. ఈ దిశగా సంధ్యా మెరైన్స్ పరిశుభ్రత, భద్రత, శాస్త్రీయ విధానాలను కచ్చితంగా అమలు చేస్తోంది. ముడి సరుకు సేకరణ నుండి ఎగుమతుల వరకు ప్రతి దశలో నాణ్యత నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విదేశీ కొనుగోలుదారుల విశ్వాసాన్ని పొందింది.

**ఉద్యోగుల సంక్షేమం -- ప్రాధాన్యత.:** సంస్థలో పని చేసే సిబ్బందికి సురక్షితమైన వాతావరణం, సమయానికి వేతనాలు, శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా ఉద్యోగులు తమ పనిలో మరింత ప్రావీణ్యం సాధించేలా చర్యలు తీసుకుంటున్నారు.

**స్థానిక ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు.:** సంధ్యా మెరైన్స్ కార్యకలాపాల వల్ల మత్స్యకారులు, ఆక్వా రైతులు, రవాణా రంగానికి చెందిన వారికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. దీంతో పాలకొల్లు ప్రాంతంలో ఆర్థిక చైతన్యం పెరుగుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**భవిష్యత్ దిశ.:** ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు, ఎగుమతులను పెంచేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. కొత్త సాంకేతికతలు, ఆధునిక యంత్రాంగం వినియోగంతో మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది.పరిశ్రమ ప్రజల అభివృద్ధికి మార్గం అనే భావనకు ప్రత్యక్ష రూపంగా నిలుస్తున్న సంధ్యా మెరైన్స్, పాలకొల్లు ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. గ్రామీణ కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతూ సామాజిక బాధ్యతను నెరవేర్చుతున్న ఈ సంస్థకు స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# స్టేట్ లెవెల్ సీఎం కప్ పోటీలకు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారిణిల ఎంపిక



**ఎటపాక, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) :** సీఎం కప్ సెకండ్ ఎడిషన్‌లో భాగంగా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్‌లో కోచ్ జి.వి. రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన క్రీడాకారిణులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో మామిడి భూమిక 69 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించగా, అదే విభాగంలో డి. మేఘనా చౌదరి రజిత పతకం గెలుచుకున్నారు. విజేతలైన ఈ క్రీడాకారిణులు ఈ నెల 20, 21 తేదీలలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న సీఎం కప్ స్టేట్ లెవెల్ పోటీలలో పాల్గొననున్నట్లు కోచ్ జి.వి. రామిరెడ్డి తెలిపారు.విజేతలను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. మల్లేష్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ జి.వి. రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణ, జాయింట్ సెక్రటరీలు భవాని శంకర్, గుగులోత్ శోభన్ నాయక్, అబ్బుల్ ఫరూక్, ఎండి అబ్బాస్, డి.వి. శంకర్రావు, భోగాల వీరారెడ్డి తదితరులు అభినందించారు.అలాగే పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ ప్రముఖులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు మరియు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు శుభాకాంక్షలు తెలిపారు.స్టేట్ స్థాయిలో కూడా భద్రాచలం క్రీడాకారిణులు మెరుగైన ఫలితాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## మహాశివరాత్రి వేడుకల సందర్భంగా తిరుణాల తిప్ప కాశీనాయన ఆశ్రమంలో భద్రతా ఏర్పాట్లపై డి.ఎస్.పి. సమీక్ష



**ఆత్మకూరు ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి:**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుణాల తిప్ప కాశీనాయన ఆశ్రమాన్ని డి.ఎస్.పి. కె. వేణుగోపాల్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ గంగాధర్, ఎస్సై జిలాని, మర్రిపాడు ఎస్సై శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది ఆశ్రమ పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు.ఉత్సవాల కారణంగా భక్తుల రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో భద్రతా చర్యలను అధికారులు దగ్గరుండి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్, రద్దీ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.మహాశివరాత్రి వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు డి.ఎస్.పి. తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని స్పష్టం చేశారు.

# పెరటి కోళ్ల పెంపకం అంశంపై ఉచిత శిక్షణ"కె వి కె లో

**చింతకొమ్ము దిన్నె శ్రీరామ్ (ప్రజాజ్యోతి ఫిబ్రవరి 11 :** చింతకొమ్ము దిన్నె మండలం లోని కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు, కడప వారి ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పెంపకం అంశంపై ఉచిత శిక్షణ కార్యక్రమంతేదీ: 16-02-2026 (సోమవారం) న నిర్వహించబడుతుంది.ఈ శిక్షణకు ఆసక్తి గల యువత/రైతులు 14-02-2026 లోపల కింద ఇవ్వబడిన ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది.సంప్రదించవలసిన నంబర్:?? 79892 80887ఇట్లు,కృషి విజ్ఞాన కేంద్రం,ఊటుకూరు, కడప.

# ఈనెల 19వ తేదీన ఆత్మకూరులో మెగా జాబ్ మేళా నిర్వహణ..ఆర్డిఓ బి.పావని



**ఆత్మకూరు ఆర్ సి ఇంచార్జ్, ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి:**ఆత్మకూరు పట్టణంలో ఈ నెల 19వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ)వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు ఆర్డీఓ బి.పావని తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో 19వ తేదీ ఉదయం 9 గంటలకు జాబ్ మేళా ప్రారంభమవుతుందని వివిధ కంపెనీలు ఈ జాబ్ మేళాకు హాజరవుతారని ఆత్మకూరు ప్రాంత నిరుద్యోగ యువతి,యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆర్డీఓ బి.పావని తెలిపారు. https://naipunyam. ap.gov.in/user registration వెబ్సైట్ లో పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**డాక్టర్ ఎంద్లూరి ప్రభాకర్ ప్రముఖ మానసిక వైద్య నిపుణులు మరియు డాక్టర్ కుమార్ గారు ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు**



ఈనెల 13 14 15 తేదీల్లో జరిగే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అనంతపురం జిల్లాలోని పెద్ద ఎత్తున బంజారాలు పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు బుధవారం బంజారా నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ విడుదల కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి బంజారాల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్క యువత ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ రంగాల్లో స్థిరపడాలని ప్రతి ఒక్కరు తమ జాతి అభివృద్ధి కోసం తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు రుణం తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రతి యువత జాతిలో చైతన్యం కొరకు శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి అడుగుజాడల్లో నడవాలని ఆయన తెలిపారు కార్యక్రమంలో శివకుమార్ నాయక్ ాాదీదీనా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాసులు నాయక్, శ్రీనివాసులు నాయక్, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాతదేవరాయపల్లిలో పడకేసిన పారిశుద్ధ్యం - పట్టించుకోని అధికారులు...





**అనంతసాగరం ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి:**నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి గ్రామంలో గత ఆరు నెలల నుండి పారిశుద్ధ్యం పడకేసింది.గ్రామంలో సచివాలయ వ్యవస్థ ఉన్న సచివాలయ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. పంచాయితీలోని మెయిన్ బజార్ నుండి బస్టాండ్ వరకు సైడ్ కాలువలు నిండి ఇళ్లలోకి మురికి నీరు చేరుతుంది. అయినా అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో సంవత్సరానికి ఒక్కసారైనా బ్లీచింగ్ చల్లిన దాఖలాలు కనబడటం లేదు. ఎక్కడి సైడు కాలువలు అక్కడ నిండి పొర్లుతున్న అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. సైడ్ కాలువలు నిండుట వలన దోమల జాతర ఎక్కువైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని సైడ్ కాలువలు శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

# అదిగో...అల్లదిగో!.శ్రీరామగిరి!

**శ్రీసీతారాములకళ్యాణం చూతము రారండి!...**

**శ్రీరామగిరి అత్యాద్మికంగా చారిత్రాత్మకంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన!దక్షిణముఖ అద్భుతమైనపుణ్యక్షేత్రం.సాక్షాత్తురామలక్షణులు ఇక్కడ చంచరించినఆనవాళ్ళు రామకథచెపుతోంది.పురాణాల్లో శ్రీరామగిరి,అతిముఖ్యమైన ఘట్టం.రావణుడుసీతమ్మ వారినిఅపహరించిన సందర్భంలో ఆమెజాడకోసం రామలక్ష్మణులుఅడవి బాటపట్టారు.ఆసమయంలో కొన్నిమూగజీవాలు చేసినసవ్వడి ఆధారంగా "సీతమ్మవారిని"దక్షిణందిశగా" రావణుడుఅపహరించినట్టు రామలక్ష్మణులకు అర్థంమౌవుతుంది.ఈక్రమంలో అన్వేషణకు!వెళ్లేముందు గోదావరినదిఒడ్డున ఎతైనకొండపై"చాతుర్మాస్య" దీక్షచేస్తారని ధీంతోఆప్రాంతం శ్రీరామగిరిగా!పేరుగాంచిందని ఈప్రాంత వాసులనమ్మకం**





**వి.ఆర్.పురం,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి)**రామ క్ష్మణులు, యాగంచేసిన ప్రదేశంలో,మాతంగి మహర్షి ఆయన శిష్యులు ఋషులు,శ్రీ సీతారాము లక్ష్మణుల విగ్రహాలకు ప్రతిష్టించినట్లు వాల్మీకి రామాయణంలోని అరణ్యకాండలో!పొందుపరిచిన శ్రీరామదివ్య చరిత ద్వారా తెలుస్తుంది.మరెక్కడాలేనంత స్థాయిలో,అత్యంత సుందరంగా ఆ విగ్రహాలను తీర్చిదిద్ద డంలో శ్రీరామగిరిలో ప్రతిష్టించిన రాముడు సుందర రాముడిగా పిలువ బడుతుంటాడు.అంతే కాదు రామలక్ష్మణు లు యాగం చేసిన ప్రదేశంలో ఆలయం నిర్మించినం దునే!యాగ రాముడిగా ప్రసిద్ధిగాంచింది.ఇంతటి విశిష్టత కలిగివున్న ఈఆలయం,పోలవరం జిల్లా చింతూరు డివిజన్ వరరామచంద్రాపురం,మండలంలో సుమారు రెండువందల అడుగుల ఎత్తులో కొండపై నిర్మితమైఉంది.ఇక్కడ ప్రతీ సంత్సరం శ్రీ సీతారాముల కళ్యాణం5 రోజులపాటు అంగరంగ వైభవంగా,అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు .రాముని వనవాసంలో ముఖ్య భూమికలైన జటాయియు వు,రేఖపల్లి ఉష్ణగుండాలు వాలీ సుగ్రీవుడు, రామ లక్ష్మణుల వృక్షాలు, శ్రీరాముడి పాదముద్రలు,చొక్కనపల్లి గ్రామంలో చరిత్రాత్మక దృశ్యాలు, భక్తులునేటికీ అత్యంతభక్తిశ్రద్ధలతో దర్శించుకుంటారు.దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న (భద్రా దికి)భద్రాచలంకి కూతవేటు దూరంలో ఉన్ననేటి "ఎటపాక' 'నాటి జటపాక, వనవాసంచేస్తున్న సమయంలో!' 'జటాయువు"రాముని వద్దకు వచ్చి తాను దశరథ మహారాజు శిష్యుడిగా పరిచయం చేసుకుంటుంది.తదితరం రామా నీవు ఆశ్రమంలోలేని సమయంలో సీతమ్మవారికి రక్షణగా!ఉం టానని మాట ఇస్తారు.ఆమేరకు మాయాలీలుడైన మావణుడు సీతమ్మవారిని అపహరించి వెళ్తున్న క్రమంలో!అ డ్డుపడి శక్తి మేరకు యుద్ధం చేస్తాడు.అత్యంత బలశాలి అయిన రావణుడి ఖడ్గం ధాటికి,జటాయువు రెక్క జటపాకలోనూ!మరో రెక్క రేఖపల్లి లోనూ!పడిపోతా యి.చివరకు రెండుకాళ్ళు తెగిపోయి జటాయువు,యుద్ధంలో అలసిపోయి,శ్రీరాముడిని స్మరిస్తూ!నెలకోరుగుతుంది." జటపాకను"ఎటపాక గా!రేఖపల్లి వరరామచంద్రాపుం ంలో,రేఖపల్లిగాను చోక్కిపోయినెలకోరిగిన ప్రదేశంచొక్కనపల్లిగా నేటికీ పిలువబ డుతున్నాయి.రావణుడి అకృత్యాన్ని శ్రీ రాముడికి చెప్పి జటాయువు తుదిశ్వాస విడుస్తుంది.అనంతరం దహన సంస్కారాలు చేయడం రామ లక్ష్మణులు!విధిగా భావించి కార్యక్రమాలు పూర్తి చేస్తారు.ఈ క్రమంలో గోదావరిఒడ్డున చితిపేర్చగా నిప్పంటిస్తారు.దశరథుడు సైతం పొందని ఘనమైన రాముడి చేత అంతిమ సంస్కారాలు పొందిన పుణ్యాత్మునిగా జటాయువు నిలిచారు.రాముడు జటాయువు చితికి నిప్పంటించి,ప్రదేశంలో గోదావరిఒడ్డున "రామపాదముద్రలు" నేటికీ కన్పిస్తాయి. భారతదేశంలోనే ఏకైకదక్షిణ ముఖఆలయం!.

సాక్షాత్తు రామలక్ష్మణులు,యాగం చేసిన ప్రదేశంమిది!.


ఉష్ణగుండాలు ఎటపాక,రేఖపల్లి,రామాయణ ఇతి వృత్తంలో ముడిపడి ఉన్న ఆత్యధిమిక అద్భుతమైన ప్రదేశాలివి!.

ప్రతీసంత్సరం కనీవినీఎరుగని రీతిలో!కళ్యాణంజరుగుతుంది.ఈ ప్రాంతంలో"రామలక్ష్మణలవృక్షాలు ఏంతో పేరుప్రతిష్టలుసాధించాయి.ఈ ప్రాంతచరిత్రను ఈవృక్షాలు చూపుతున్నాయి.ఈ ప్రాంతంలో చంచరించిన రామలక్షణల గుర్తుగా ఆదివాసీలు,వరరామచం ద్రాపురం,మండలం లోని దట్టమైన అటవీప్రాంతంలో వారి పేరిట రెండు టేకువృక్షాలు నాటినట్లు చరిత్ర చెప్పుతోంది.ఏపుగా పెరిగిన ఈవృక్షాలు ఇప్పటికీమనకు దర్శనంఇస్తూనేఉన్నాయి.

వాలీసుగ్రీవుడు కొండలు చరిత్ర పుటాల్లో నిలిచే ఉన్నాయి.! శ్రీరామగిరికి అతిచేరువలో వాలీసుగ్రీవుడిగొండలు ఇప్పటికీ కనువిందు చేస్తున్నాయి.గోదావరి నదికి అతి చేరువలో ఈ అద్భుతాన్ని వీక్షించేందుకు భక్తులు శ్రీరామనవమికి భారీగా తరలి వస్తారు.ఈచరిత్ర తే తెలుసుకోండి వీక్షించి ధన్యులుకావాలని!...ఈవిషయంపై!..

ఈవిషయాన్ని వివరిస్తూ శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,వివరణ కోరగా!ఆయనమాట్లాడుతూ ఇదొక పుణ్యస్థలి,అద్భుతమైన ఆకాంక్షను నెరవేర్చేఅద్భుతాలు సృష్టి.ఒక్కమాటలోచెప్పాలంటే! ఈ శ్రీసీతారాముల సన్నిధిలో శ్రీ సీతారాముల కళ్యాణం వీక్షించినా!దర్శనం చేసుకున్నా!అద్భుతమైన ఫలితాలు ఉంటాయని వివరించారు.(మళ్లీ శ్రీ సీతారాముల కళ్యాణంలో కలుద్దాం!)

## శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా సామూహిక వివాహాలు




**హోళగుంద, ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి న్యూస్ –** శివ స్వాముల ప్రత్యేక ఇరుముడి పూజలు, సామూహిక వివాహాల వేడుకలతో బుధవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర దేవాలయంలో ఆధ్యాత్మిక శోభ విరజిల్లింది.శివ స్వాములు నిర్వహించిన పేద జంటల సామూహిక వివాహాలు సోమేశ్వరుని ఆలయ ప్రాంగణంలో మంగళ వాయిద్యాల మధ్య, పండితుల వేదమంత్రోచ్చనల మధ్య 8 జంటలు సామూహిక వివాహ వేడుకలో కొత్త జీవితంలో అడుగు పెట్టారు.అనంతరం శివ మాల ధరించిన శివ స్వాములు ప్రత్యేక ఇరుముడి పూజలు నిర్వహించారు.శివనామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంలో మునిగిపోయాయి.ఈ సామూహిక వివాహాల వేడుకకు సహకరించిన మండల ప్రజలకు , నాయకులకు,భక్తులకు శివ స్వాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం శివమాల ధరించిన శివ స్వాములు ఇరుముడితో శ్రీశైలంకు పాదయాత్రగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో భక్తులు,ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.సామూహిక వివాహ వేడుకలకు వచ్చిన ప్రజలకు,భక్తులకు శివస్వాములు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఈవ్ టీజింగ్ నివారణకు బ్లూ కోల్ట్స్ పట్రోలింగ్




**కనిగిరి ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి:** కనిగిరి పట్టణంలో ఈవ్ టీజింగ్ ఘటనలు జరగ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు న్నామని డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు.ఇటీవల జరిగిన ఘటనపై పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిని ఏమాత్రం ఉపేక్షిం చబోమని డీఎస్పీ హెచ్చరించారు.పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల సమీపంలో బ్లూ కోల్ట్స్ బృందాలు పట్రోలింగ్ నిర్వహిస్తాయని తెలి పారు. విద్యార్థినులు మరియు మహిళల భద్ర తకు పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తు న్నారని చెప్పారు.ఏవైనా వేధింపుల ఘటనలు గమనించినా లేదా ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.

## రోడ్డుకి ఇరువైపుల ఉన్న కంపచెట్లు తొలగింపుపై కాలనీ ప్రజలు హర్షం



**గుంతకల్లు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** బుధవారం పట్టణంలోని 4 వార్డ్ నందు హాలో సోనియా గాంధీ కాలనీకి వెళ్లే రోడ్డుకు ఇరువైపుల అడ్డంగా ఉన్న కంపచెట్లను బుధవారం మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు మరియు మున్సిపల్ చైర్ పర్సన్ భవాని,వైస్ చైర్మన్లు నైరుతి రెడ్డి, మైమున్ బీ, వైయస్సార్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, 4 వార్డ్ కౌన్సిలర్ జింకల సుజాతా సూచనలతో సోనియా గాంధీ కాలనీకి వెళ్లే రోడ్డుకి ఇరు వైపులు ఉన్న కంప చెట్లు మున్సిపల్ జెసిబి తో తొలగిం చడం జరిగింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్య క్షుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సోనియా గాంధీ కాలనీకి ప్రధాన రహదారి అయిన దాదాపు 150 కుటుంబాలు ప్రతినిత్యం రోజు ఈ దారి నుంచే నిత్యం ఈ రోడ్డు ద్వారా నడక సాధిస్తుంటారు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరగ డంతో నిత్యం విద్యార్థులకు దినసరి కూలికి పోయే మహిళ లకు ఆటో కార్మికులకు తీవ్ర ఇబ్బంది ఉన్నదని నాకు చెప్పిన వెంటనే మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి తెలియజేసి వారి ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది జెసిబి తో రోడ్డుకి ఇరువైపులు ఉన్న కంప చెట్లు తొలగించడం జరిగింది. ఇందుకు శ్రీ సోనియా గాంధీ కాలనీ ప్రజలు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామి రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

## నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఐ పట్టణ, మండల పార్టీ సంపూర్ణ మద్దతు




**గుంతకల్లు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** బుధవారం పట్టణం లోని బీటీ పకీరప్ప భవన్ సిపిఐ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి గోవింద్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల ను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టులుగా కేంద్రం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చింది.ఈ సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి అమలు పరచాలని యోచిస్తుం ది.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి 90 శాతం సబ్సిడీతో పనిముట్లు ఎరువులు వ్యవసాయ పరిక రాలు ఇవ్వాలని అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిని రద్దుచేసి దాని స్థానంలో జి రామ్ జి పథకాన్ని తీసుకురావడం జరిగింది. గత సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది కార్మికులు పాల్గొన్నారు నేడు జరగబోయే సార్వత్రిక సమ్మెకు 30 కోట్లు మంది కార్మికులు పాల్గొనబోతున్నారు.10 కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుని చ్చాయి ఈ సమ్మె 600 పై జిల్లాలలో ప్రభావం చూపబో తుంది కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా ఈ బందు ఒడిస్సా హై,అస్సాం వంటి రాష్ట్రాలలో పూర్తిగా స్తంభించి పోతున్నాయని,ఈ సార్వత్రిక సమ్మెతో కేంద్ర ప్రభుత్వం దిగివ చ్చి పై తెలిపిన ఉద్యోగ ఉపా ధ్యాయ,కార్మిక, కర్షక కష్టాలను కడతేర్చాలని డిమాండ్ చేస్తున్నాము అట్లా చేయని యెడల కార్మిక సంఘాలు పిలు పులో భాగంగా నిర్వాదిక ఉద్య మాలు సిపిఐ పార్టీ చేపడబో తుందని కావున కార్మిక వర్గా లు ఆటో కార్మికులు ఉద్యోగు లు ఉపాధ్యాయులు స్వచ్చం దంగా నేడు జరిగే ఉద్యమా లలో లోకి రావలసిందిగా కోరుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి మహేష్,పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి రాము రాయల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర,జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్టక్టర్ మురళీకృష్ణ, సిపిఐ పార్టీ మండల సహాయ కార్య దర్శి రామాంజనేయులు యాదవ్, మండల కమిటీ సభ్యుడు సయ్యద్ బాషా పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ ను సన్మానిస్తున్న చైతన్య భారతి పాఠశాల సిబ్బంది



**చాగలమర్రి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి మండలం నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నటువంటి శేష శయన రెడ్డి ని చాగలమర్రి శ్రీ చైతన్య భారతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పి మల్లికార్జున, డైరెక్టర్ చంద్రమౌళి మరియు ప్రధానోపాధ్యాయులు రఫీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.

## "కెవైసీ -- మీ సురక్షితమైన బ్యాంకింగ్ వైపు మీ తొలి అడుగు"




**చింతకొమ్మ దిన్నె శ్రీరాం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 11 :** చింతకొమ్మదిన్నె మండలంలో ఆర్‌బిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు -- 2026 కార్యక్రమాన్ని చింతకొమ్మదిన్నె ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎం రాజు మరియు ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, బ్యాంక్ ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కెవైసీని అప్డేట్ చేసుకోవాలని, కెవైసీ సంబంధిత మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే మనీ మ్యూల్‌గా మారకుండా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అనంతరం ఏపీఎం రాజు మాట్లాడుతూ, ప్రజలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్తు భద్రత కోసం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ పథకాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పీఎంఎస్‌బీవై, పీఎంయేజేజేబీవై పథకాల ద్వారా బాధిత కుటుంబాలకు చెరో రూ. 2 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ ఒబులేసు, యానిమేటర్లు, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు ఎన్. ఒబులేసు, ఎం. నాగసుబ్బయ్య, డి. మహేశ్వర, డ్వాక్రా మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేవా గాడ్ ఉత్సవాలకు అంతరాయం లేకుండా కొత్త బ్రేకరు ప్రారంభం



**గుంతకల్లు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** ఈనెల 13, 14, 15 తేదీలలో సేవా గాడ్ ఉత్సవాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకు బుధవారం పాత కొత్తచెరువు 33కెవి విద్యుత్ ఉపకేంద్రం నందు కొత్త బ్రేకరు ప్రారంభం కన్స్ట్రక్షన్ ఎడి రంగస్వామి చేతులమీదేగా ప్రారంభం జరిగినది. ఈ కొత్త బ్రేకరు ద్వారా 24 గంటలు విద్యుత్ సరఫరా అవుతుందని ఏది తెలిపారు. ఏఈ మన్నను పాల్గొన్నారు.

## గుండె పోటుతో ఆటో కార్మికుడు మృతి

### -- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య, జిల్లా సమితి సభ్యులు పి మురళీధర్ నివాళులు



**శిరివెళ్ళ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధి లోని కోటపాడు గ్రామంలో ఆటో డ్రైవర్ షేక్ అంజన పామిడి షావలి మంగళవారం గుండె పోటుతో మృతిచెందగా నంద్యాల జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య మరియు జిల్లా సమితి సభ్యులు మురళీధర్ లు బుధవారం నివాళులర్పించారు. సహచర ఆటో డ్రైవర్ల ద్వార సమాచారం తెలు సుకున్న ఏఐటియుసి నేతలు శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలోని మృతుడి స్వగృహానికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడు శావళి ఏఐటీయూసీ లో ఉంటూ అత్యవసర సమయంలో గర్భిణీ బాలింత మహిళలకు మాన వతా దృక్పథంతో ఉచితంగా ఆటో రవాణా సేవలు అందిస్తూ మంచి పేరు సంపాది ంచుకున్నారని జిల్లా కార్యదర్శి సుంకయ్య తెలియజేశారు. సుమారుగా 18 సంవత్సరాలుగా అత్యవసర సమయంలో మహిళలకు ఉచిత ఆటో సర్వీస్ అందించి నేడు తుది శ్వాస వదలడం జరిగిందన్నారు.మృతుడికి భార్య కూతురు కుమారుడు ఉన్నారని కుటుంబాన్ని పోషించాల్సిన చిన్న వయసులోనే మృతి చెందిన కారణంగా ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఏఐటీయూసీ నేతలు డిమాండ్ చేశారు.

# పలకా బలపం పట్టాల్సిన చేతులు.. పలుగుపార పట్టాయి!..

అభం..శుభం..తెలియని చిన్నారులపరిస్థితి?!...





**వి.ఆర్.పురం,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి)**నివ్వెరపోయే నిజాలు పలకా బలపం పట్టాల్సిన చేతులు "పలుగు" పార పట్టాయి".గిరిజనుల కోసం వెచ్చించే నిధులు ఏంచేస్తున్నారు. ఏజెన్సీపల్లెల్లో ఇలాంటి దృశ్యాలు ఎన్నో!కనీసం ఒంటినిండా దుస్తులు కూడాలేని అభం,శుభం,తెలియని అమాయక పిల్లల పరిస్థితి చూస్తే మీకే అర్ధంమౌతుంది చిరిగిన బట్టలు ,రక్తహీనతతో ఉన్న ఈ చిన్నారులను చూస్తే హృదయంతర్రుక్కుపోతుంది.దేశం ఎంతో సాధించింది.ఇదేనా? చదువుకు ధూరంమౌతున్న గిరిబిడ్డలుఎందరో?బహిరంగ సభల్లోమాటలుకాదు,అసెంబ్లీ లాబీల్లో ప్రసంగాలుకాదు నిజజీవితంలో ఏజెన్సీగ్రామాల్లో తొంగిచూడండి పరిస్థితి మీకే అర్థమవుతుంది(తెలుస్తుంది)ఇంకా అర్ధాకలితో చిద్రంఔతున్న బ్రతుకులు ఎన్నో ఉన్నాయి చూడండి.పోషకాహారం లేక "ఒంటికి బట్టలులేక",కడుపుకి తిండిలేక"సరైన టైంకీ చదువులేక సమస్యలు ఎదుర్కొంటున్న పల్లె బ్రతుకులు ఎన్నో...(మళ్లీ మంచి కథనంతో!)

# హాస్టల్ స్థలములో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించవద్దు







**బుట్టాయగూడెం ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):-** బుట్టాయగూడెం గిరిజన బాలుర వసతి గృహ స్థలంలో వ్యాపార భవనాల సముదాయాన్ని నిర్మించవద్దని విద్యార్థులు పిడిఎస్యు ,పివైఎల్ ఆధ్వర్యంలో కె ఆర్ పురం ఐటిడిఎ వద్ద ధర్నా నిర్వహించారు.బుధవారం మండలంలోని కోట రామచంద్రాపురం రెసిడెన్షియల్ కళాశాల నుండి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కార్యాలయం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు బైఠాయించి నినాదాలు చేశారు.ధర్నా అనంతరం విద్యార్థులు ఐటిడిఎ కార్యాలయం మేనేజర్ ప్రకాష్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కాకి నాని మాట్లాడుతూ ఎస్టి హాస్టల్ స్థానంలో హాస్టల్ బిల్డింగులు కట్టకుండా ఐటిడిఎ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి దగ్గరగా అందుబాటులో ఉన్న హాస్టల్ స్థలములో వ్యాపార భవనాలు ముఖ్యమా? విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యమా ?అని ప్రశ్నించారు. ఎక్కడో నాలుగు కిలోమీటర్ల దూరంలో టీచర్స్ క్వార్టర్స్ దగ్గర హాస్టల్ భవనాలు నిర్మించడం సమంజసం కాదని ఆయన అన్నారు.పి వై ఎల్ రాష్ట్ర నాయకులు ఈ భూషణం, జిల్లా నాయకులు తగరం బాబురావు మాట్లాడుతూ ఇంటర్ ఐటిఐ,డిగ్రీ విద్యార్థులు కళాశాలకు నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లి రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన విద్యార్థులకు ఐటిడిఎ పిఓ తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నిలిపివేయాలని, హాస్టల్ స్థలములో హాస్టల్ మాత్రమే కట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి తేజ, కె జంపన్న, కె దానియేలు, ఎం మనోజ్, టి రామ్ చరణ్, కె కన్నయ్య, ఎం చలపతి,జి రమేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**గుంతకల్లు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** స్థానిక మూడో వార్డు నందు గల మిల్లు స్కూల్ నందు శాసనసభ్యులు గుమ్మ నూరు జయరాం ఆదేశాల మేరకు మరియు పట్టణ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి సూచన లతో సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ అధినేతలు డాక్టర్ పత్తి హిమబిందు మరియు డాక్టర్ గ్రంధి నాగ వెంకటేష్ ఆధ్వర్యం లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి స్థానిక సీనియర్ టిడిపి నాయకులు లాయర్ ప్రతాప్ నాయుడు అధ్యక్షత వహించినాడు. దాదాపు 200 మందికి షుగర్ మరియు బిపి లాంటి పరీక్షలు చేసి ఉచితంగా దాదాపు 15 రోజులకు సరిప డా మందులను ఇచ్చారు. డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ దాదాపు గుంతకల్లు పట్టణంలోని ప్రతి వార్డు నందు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మరియు వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాలను పరిరక్షించు కోవాలని తెలిపారు. డాక్టర్ జి ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంవత్సరంలో రెండుసార్లు షుగర్ మరియు బిపి లాంటి పరీక్షలు తప్పకుండా చేయిం చుకోవాలని సూచించారు. నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాలను చేస్తున్న సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ వారిని అభినందించా రు. లాయర్ ప్రతాప్ నాయుడు డాక్టర్ దంపతులను ఇద్దరిని ఘనంగా సన్మానించారు.స్థానిక నాయకులు బలరాజు కూడా డాక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏజీపీ ప్రవీణ్ కుమార్, కోదండ రామ స్వామి చైర్మన్ లోకేంద్రనాథ్, పట్టణ టిడిపి సీనియర్ నాయకులు దబ్బర నారాయ ణ, గోవిందరాజులు, కదిరప్ప, అశోక్, మోషే, ఆసుపత్రి సిబ్బంది మరియు స్థానిక టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటవీ ఉత్పత్తుల రేట్లు పెంచాలని కోరుతూ ఐటీడీఏ ముందు అఖిలభారత రైతు కూలీ సంఘం ధర్నా.




**చింతూరు ఫిబ్రవరి11 ప్రజా జ్యోతి :** అటవీ ఉత్పత్తుల రేట్లు పెంచాలని కోరుతూ చింతూరు ఐటిడి ఎ ముందు అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు (ఎ ఐ కె యం యస్) కుంజా దూలయ్య ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీవో రామ తులసి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఐటీడీఏ ముందు గిరిజన రైతులతో ఆయన మాట్లాడుతూ అటవీ ఉత్పత్తులైన చింతపండు, కొండచీపురులు, జిగురు మొదలగు ఉత్పత్తులపై కొత్తగా రేట్లు పెంచి కొనుగోలు చేయాలని ధర్నా నిర్వహించారు. రంపచోడవరం జిల్లా కేంద్రంలో జీడిపప్పు తయారీ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని కోరారు. జీడి పంట, అటవీ ఉత్పత్తుల మీద కోట్లాది రూపాయలు కేంద్ర ప్రభుత్వం లాభాలు గడిస్తున్నా రైతులకు గిట్టుబాటు ధరలు పెంచడం లేదన్నారు. జీడిపప్పు పంట ఇతర దేశాలకు 75% ఎగుమతి అవుతుందని ప్రతి సంవత్సరం 60 కోట్ల రూపాయల లాభాలు గడుస్తుందని పేర్కొన్నారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల జీడిపిక్కలు వ్యాపారం జరుగుతుందన్నారు. పందిరి మామిడి సెంటర్లో ప్రతి ఏడాది 60 కోట్ల రూపాయల పైగా దళారీలు వ్యాపారం చేస్తున్నారని ఆదివాసి రైతుల వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరలకు అమ్మే సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అలాగే చింతపిక్కలను 20 రూపాయలకు కొనుగోలు చేసి,పొడి చేసిన అనంతరం ఇతర దేశాలకు 400 రూపాయలు అమ్మి లబ్ది పొందుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం ?100 సంపాదిస్తుందే కానీ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదన్నారు. గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులైన ఉసిరి, జిగురు, కరక్కాయ, చీపుర్లు, ఇందు గా పిక్కలు, కాఫీ, రాజ్మా గింజలు దేశంలోని పెద్ద ఫ్యాక్టరీలకు, దేవాలయాలకు ఎగుమతి చేసి కోట్లాది రూపాయలు గడుస్తుందని పేర్కొన్నారు. అటవీ ఉత్పత్తులపై స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం 50 శాతం గిట్టుబాటు ధరలు చెల్లించాలని, అలా గిట్టుబాటు ధరలు పెంచుకోవాలంటే, తూకాలలో మోసాలు జరగకుండా ఉండాలంటే అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. గిట్టుబాటు ధరల కోసం, వ్యాపారస్తుల దోపిడి మోసాలను అరికట్టడానికి ఐటిడిఏ ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోరాడాలని కోరారు. తమ డిమాండ్లలో అటవీ ఉత్పత్తులు సేకరించే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే పది లక్షల రూపాయల నష్టపరిహారం మరణించిన వారి కుటుంబాలకు చెల్లించాలని, ఎకరానికి వడ్డీ లేని రుణం 20వేలు ఇవ్వాలని, జీడి పండ్ల నుండి రసం తీసుకుని ఉపయోగించే యూనిట్లు గ్రామాల్లో ఏర్పాటు చేయాలని, వాతావరణం అనుకూలించక జీడిపంట నష్టపోతే హెట్టార్కు లక్ష రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని, పనసకాయ గింజలు కేజీకి ?100 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కత్తుల బాల రెడ్డి, ఐ రమణ, కుంజా విక్రమ్, పోడియం పోదయ్య, సున్నం సిద్దు , వంజం మూర్తి, వంజం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి భారీ షాక్ -- సంజామల మండలం ఆకుమళ్ల గ్రామం నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు,,



**కోవెలకుంట్ల (.సంజామల)(ప్రజా జ్వోతి పిబ్రవరి =11(యస్.భాస్కర్ విలేఖరి ) :** బనగానపల్లె నియోజకవర్గం సంజామల మండలము లోని ఆకుమళ్ల గ్రామానికి చెందిన 20 ఎస్సీ కుటుంబాలు టి డీ పీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి సమక్షంలో సంజామల మండలం ఆకుమళ్ల గ్రామానికి చెందిన 20 ఎస్సీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో అధికారికంగా చేరారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై తమ విశ్వాసాన్ని తెలుగుదేశం పార్టీపైన ఉంచుతున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రజల సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి చేరికైన కుటుంబాలకు పార్టీ కండువాలు కప్పి, వారిని హృదయపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆమె తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి పూర్తి సహకారం అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆకుమళ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లు మహేశ్వర రెడ్డి, కైపా వెంకట రమణా రెడ్డి, ఏరాసి పుల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎటపాకలో ఘనంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి

## అంత్యోదయ సిద్ధాంతమే సమాజానికి మార్గదర్శకం: బీజేపీ నేతల ఉద్ఘాటన



**ఎటపాక, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ భారతీయ రాజకీయ తత్వవేత్తగా, గొప్ప మానవతావాదిగా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన 'అంత్యోదయం' సిద్ధాంతం సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నేటికీ దిక్సూచిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆయన జీవితం దేశభక్తికి, నిస్వార్థ సేవకు, ఉన్నత నైతిక విలువలకు నిలువుటద్దమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.యువమోర్చా నాయకులు మూడే సతీష్ కుమార్ నాయక్ మాట్లాడుతూ, భారతీయ సాంస్కృతిక విలువలను రాజకీయాల్లో ప్రతిష్ఠించిన మహనీయుడు దీనదయాళ్ ఉపాధ్యాయ అని అన్నారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మడకం వెంకటేష్, మండల కార్యదర్శి దేగల ముత్యాలరావు, మండల ట్రెజరర్ కత్తి సత్యం, మహిళా నాయకురాలు తెల్లం సమ్మక్క తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరై దీనదయాళ్ ఉపాధ్యాయకు నివాళులర్పించారు.

# 50 బిఎన్ సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో సివిల్ ప్రోగ్రాం, వైద్య శిబిరం




**చింతూరు ఫిబ్రవరి11 ప్రజా జ్యోతి :** చతిస్గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా లోని, బుగెల్పర , కరిగుండం గ్రామాల్లో సిఆర్పిఎఫ్ సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్, మెడికల్ క్యాంప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం 50 బియన్ సి ఆర్ పి ఎఫ్ కమాండెంట్ ప్రేమ్‌జీత్ కుమార్ మార్గదర్శకత్వం, దిశానిర్దేశంలో, 50 బి, సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ (ఆపరేషన్స్) నీరజ్ కుమార్ పర్యవేక్షణలో, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ ఠాకూర్, అసిస్టెంట్ కమాండెంట్ సూరజ్ సింగ్ సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో, చీరలు, గొడుగులు, దుప్పట్లు, క్రికెట్ కిట్లు, వాలీబాల్ వంటి క్రీడా పరికరాలు, గృహోపకరణాలు, మలేరియా నివారణకు దోమతెరలు, సంగీత వాయిద్యాలతో పాటు ఇతర రోజువారీ వినియోగ వస్తువులను కరిగుండం, మాటేమార్కా, బుగెల్పారా గ్రామాల పౌరులకు పంపిణీ చేశారు. దీనితో పాటు, వైద్య శిబిరంలో, 50వ బెటాలియన్ వైద్యాధికారి డాక్టర్ నితేష్ కుమార్, గ్రామాల పౌరులకు జలుబు, జ్వరం, మలేరియా, పోషకాహార లోపం, కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, కాలానుగుణ వ్యాధుల చికిత్సతో పాటు నివారణ చర్యల గురించి తెలియజేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పథకాల గురించి గ్రామస్తులకు సమాచారం అందించారు. కరిగుండం సిఆర్పిఎఫ్ క్యాంప్ నిర్వహించిన ఈ పౌర చర్య, వైద్య శిబిరంలో ప్రాంతాలకు చెందిన సుమారు 300 మంది గ్రామస్తులు ప్రయోజనం పొందారు.ఈ కార్యక్రమంలో ఏ, బి/50 బెటాలియన్ల సబార్డినేట్ అధికారులు, సైనికులు కూడా పాల్గొన్నారు, ఆయా గ్రామస్తులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు, ఇది ప్రభుత్వంపై గ్రామస్తులకు పెరుగుతున్న నమ్మకాన్ని స్పష్టంగా పెంచుతుంది. ఈ సందర్భంగా గ్రామస్తులకు స్నేహపూర్వక, సామూహిక భోజనం ఏర్పాటు చేశారు. సిఆర్పిఎఫ్ బెటాలియన్ 50 చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామస్తులందరిలో కొత్త ఆశలను నింపుతున్నాయని సీఆర్పీఎఫ్ అధికారులు పేర్కొన్నారు.


# రెండవ రోజు ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం విజయవంతం...!!






**జి.కొండూరు:( ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరులో మంగళవారం జరిగిన డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం చాలా ఉత్సాహవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం జి. కొండూరు ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో... జి. కొండూరు నుంచి చెవుటూరు... చెవుటూరు నుంచి వెంకటాపురం గురుకుల పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ డ్రగ్స్ పై దండయాత్ర ర్యాలీలో పలువురు పార్టీ నాయకులు శ్రీశ్రీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినీ...విద్యార్థులు అలాగే వివేకానంద విద్యార్థి...విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ పలు నినాదాలతో ఉత్సాహపరితంగా ర్యాలీ కొనసాగించారు. ఈ ర్యాలీ సందర్భంగా గ్రామా, గ్రామాన ప్రజలు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి డ్రగ్స్ దండయాత్ర ర్యాలీకి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావుకు, అలాగే టిడిపి నాయకులు ఉయ్యూరు వెంకట నరసింహారా వుకు,పజ్జూరు రవికుమార్ కి,చెవుటూరు ఎంపీటీసీ మెంబర్ పుప్పాల సుబ్బారావుకి రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శినికి అలాగే పలువురు నాయకులకు గ్రామాల్లో మహిళలు నుదుట తిలకం దిద్ది హారతులిచ్చి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఇందిరా ప్రియదర్శిని డ్రగ్స్ దండయాత్ర గురించి ప్రజలకు విపులంగా వివరించారు. నేడు సమాజాన్ని డ్రగ్స్ అనే మహమ్మారి ఎంతో ప్రమాద భరితంగా మారిందన్నారు. ఈ ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ప్రతి పౌరుడు ఆరోగ్యంగా ఉండాలంటే డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ పై దండయాత్ర సందర్భంగా ర్యాలీలో మైలవరం నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ అలాగే టిడిపి మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు( బుల్లి) విద్యార్థి విద్యార్థులతో కలిసి సైకిల్ ఎక్కి జి. కొండూరు నుంచి వెంకటాపురం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు అలాగే పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## చందలూరు గ్రామంలో ఘనంగాపార్వేట ఉత్సవాలు.



**రుద్రవరం ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని చందలూరు గ్రామంలో బుధవారం ఘనం గాపార్వేట ఉత్సవాలు జరిగాయి. అహోబిలం లక్ష్మీనరసి ంహస్వామి ఉత్సవ పల్లకి నక్కల దీన్నే నుంచి చందలూరు గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఆనవాయితి ప్రకా రము డప్పులు,మంగళ వాయిద్యాలతో ఉత్సవ పల్లకిని గ్రామం లోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన తెలుపుపై ఉత్సవ పల్లకిని కొలువు తీర్చు గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆలోచనా ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి!..

### పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరణ!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి)**వరరామచంద్రాపురం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆలోచనలు ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఎం.ఈ.ఓ,సి.హెచ్ బాబూరావు,కోరారు.బుధవారం జిల్లాపరిషత్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాఠశాలలోని 6,తరగతి నుండి 10వతరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న 382 మంది బాల, బాలికలకు సురక్షితమైన తాగునీరు అందించటంకోసం సుమారు రూ.60,000/- వేల రూపాయల విలువచేసే మినరల్ వాటర్ ప్లాంట్ ను తమసొంత డబ్బులతో కొనుగోలుచేసి మానవత్వంచాటుకున్నారని వివరించారు.విద్యార్థిని, విద్యార్థులకు తాగునీరు అందించేందుకు తమసొంత డబ్బులతో పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందించిన జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి - 2 చిచ్చడి.బాబురావుఅభినందించారు. ప్రభుత్వాలు అన్నీ చేయలేవని,మనంపనిచేసే పాఠశాలలకు,అక్కడ విద్యను అభ్యసిస్తున్నవిద్యార్థిని,విద్యార్థులకుమనవంతుగా,మనంఏదోఒకటి చేయాల్సినఅవసరం ఉందని ఆయనగుర్తు చేశారు.వరరామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల ఆలోచనా తీరును ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోడె.అజయ్, ఉపాధ్యాయి ని, ఉపాద్యాయులుమానె .వెంకటలక్ష్మి, చిక్కా రాజేశ్వరి,కుంజా అనురాధ,సున్నం చంద్రరావు, కారం.సత్తిబాబు,కూర ప్రసాద్, పి రాజేష్,ఎం డి అన్వర్, గడ్డం శ్రావణి,కె శ్యామల,కె శిరోమణి, జి చైతన్య,భూషణం ,బొర్రా నవీన్ కుమార్,వెంకటకృష్ణ,కె రమేష్, తెల్లం సుబ్బారావు,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ధ్యేయం.. ఎమ్మెల్యే వసంత..!!



**జి.కొండూరు:( ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత బుధవారం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఎల్ఓసి లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ..పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చేయూతనిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వెంటనే ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లు మొత్తం రూ.23,20,814లు మంజూరయ్యాయన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో పట్టపగలే దొంగతనం...

### 4 తులాల బంగారం,67 వేల రూపాయలు నగదు ఎత్తుకెళ్లిన దుండగులు





**హోళగుంద, ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి న్యూస్:-** మండల పరిధిలోని కొత్తపేట గ్రామం నందు ఆటో హంపయ్య, దేవమ్మ దంపతుల నివాసంలో బుధవారం ఉదయం 9 గంటల సమయంలో పట్టపగలే చోరీ అయినా సంఘటన చోటు చేసుకున్నట్లు బాధితులు తెలియజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఆటో హంపయ్య వివరాలు మేరకు తాను ప్రతిరోజు మాదిరిగానే తన వృత్తి ఆయన ఆటోతో బళ్ళారి కి వెళ్లడం జరిగిందనీ,తన భార్య దేవమ్మ ప్రభుత్వ పాఠశాలనందు ఆయాగా విధులు నిర్వహిస్తుండడంతో పాఠశాలకు వెళ్లడం జరిగిందని తెలిపారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంట్లో చొరబడి 4 తులాల బంగాం ్ము, 67 వేల నగదును దొంగలించడం జరిగిందని వాపోయారు.భార్య దేవమ్మ పాఠశాల నం దు పనులను ముగించుకుని ఇంటికి రావడంతో ఇంటిలో ఉన్న బీరువాలో వస్తువులు, దుస్తు లు చల్లచెదురుగా పడి ఉండడం గమనించి విలువైన బంగారము, నగదు కనిపిం చకపోవడంతో రోధిస్తున్న సమయంలో చుట్టుపక్కన ప్రజలు తన ఇంటికి వద్దకు వచ్చి విచారి స్తు తనకు సమాచారం అందించడంతో వెంటనే హోళగుంద పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిం చినట్లు బాధితుడు ఆటో హంపయ్య తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ రామ్ నాయక్ సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తూ విచారణ ప్రారంభించారు.


## ప్రార్థనల కోసం గంట ముందస్తు వెసులుబాటు -- రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

### టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మోయిన్



**హోళగుంద, ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి న్యూస్** – రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు, సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ముస్లిం ఉద్యోగులకు ప్రార్థనల నిమిత్తం సాయంత్రం పనివేళల ముగింపుకు ఒక గంట ముందుగానే ప్రార్థనల కొరకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకుగాను ఈ మానవతా పరమైన నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మోయిన్ తెలిపారు.అదేవిధంగా మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్య తనిస్తూ, వారి భావోద్వేగాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ ఈ నిర్ణయాన్ని ప్రభుత్వస్థాయిలో అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్,కూటమి ప్రభుత్వానికి ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రంజాన్ మాసంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మైనారిటీల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ముల్లా మోయిన్ పేర్కొన్నారు.

## రేపు దేశవ్యాప్త సమ్మె పోరుమామిళ్లలో సిఐటియు భారీ ర్యాలీ




**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 11( ప్రజా జ్యోతి ప్రతినిధి):** పోరుమామిళ్ల లో రేపు జరగబోయే మిత్రులారా .. సిఐటియు ఆధ్వర్యంలో రేపు అనగా 12/2/2026 బేస్తవారం భారతదేశం వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా సమ్మె జరగబోతోంది ఈ సమ్మె ముఖ్య ఉద్దేశం 4 నల్ల లేబర్ కోడులను బిజెపి ప్రభుత్వం తీసుకొని వచ్చిందిలి దీన్ని వెంటనే రద్దు చేయాలని ,కార్మికులకుకనీస వేతనం, రెగ్యులర్ ,ఈఎస్ఐ,పిఎఫ్ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడిలకు ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, అంగన్వాడి లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు కల్పించాలని ,ఉపాధి హామీ చట్టాన్ని కదిలింగా ఉంచాలని, పాల ఉత్పత్తులను అమెరికా నుంచి దిగుమతి తీసుకోరా పోతోందనీ తదితర విషయాల పైన ఈ సమ్మె జరగబోతోంది కనుక పోరుమామిళ్ల పంచాయతీ ఆఫీసు నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా రేపు 10 గంటలకు ప్రారంభమవుతుంది కనుక మిత్రులు అయినటువంటి విలేకరు సోదరులు సకాలంలో వచ్చి కవర్ చేయగలరని మనవి

మీ...యన్ భైరవప్రసాదు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

## తాటియాకులగూడెం వద్ద లారీ ఢీకొని వ్యక్తి మృతి..





### ద్విచక్ర వాహనాన్ని ఈడ్చుకుంటూ వెళ్లిన లారీ కరెంటు స్తంభాన్ని ఢీకొనడం లారీ కింద ఇరుక్కున్న వ్యక్తిని బయటకు తీయడానికి స్థానికులు, పోలీసుల ప్రయత్నం

**ఫిబ్రవరి..11.. ( ప్రజాజ్యోతి /జీలుగుమిల్లి ) :** జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలోని కనకదుర్గ అమ్మవారి గుడి సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అదుపుతప్పిన లారీ ముందుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఈడ్చుకుంటూ వెళ్లి అనంతరం కరెంటు స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు తీవ్రంగా గాయపడిన వ్యక్తిని లారీ కింద నుంచి బయటకు తీయడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదంలో లారీ కింద ఇరుక్కున్న వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. మృతుడు నరాలశెట్టి నాగేశ్వరరావు (52)గా గుర్తించారు. ఆయన అశ్వారావుపేట లక్కీ--3 ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణమా, లేక సాంకేతిక లోపమా అన్న కోణంలో విచారణ సాగుతోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# రాష్ట్రంలో నీట్ ఈ ఏ పి సెట్ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ

మైనార్టీల విద్యార్థుల ఉచిత శిక్షణకు మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలి

మైనార్టీల గురించి నిత్య ఆలోచిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో నీట్ ఈ ఏపీ సెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఉచిత శిక్షణ ఇచ్చేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అన్ని ఏర్పాటు చేశారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు..బుధవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మైనార్టీ శాఖ మాత్యులు ఎండి ఫారుక్ గారు ప్రకటనలో కూడా తెలిపారని మైనార్టీ సంక్షేమ శాఖ నేతృత్వంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ ( సి ఈ డి ఎం) ద్వారా మైనార్టీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు నీట్. ఏపీ సెట్ల పోటీపరీక్షల్లో ఉన్నతమైన మార్కులను సాధించి మంచి మార్కులతో వైద్య ఇంజనీరింగ్ వ్యవసాయ ఫార్మా తదితర అండర్ గ్రాడ్యుయేషన్ యూజీ కోర్సులు అడ్మిషన్ పొందేందుకు వీలుగా ఈ శిక్షణ ఇవ్వబోతున్నారని తెలిపారు ఉచిత శిక్షణను ఆన్లైన్ ఆఫ్ లైన్ లలో 45 రోజులపాటు అందించడం జరుగుతుందని తెలిపారు నీట్ ఈ ఏపీ శిక్షణలో నిష్ణాతులైన అధ్యాపకుల చేత బోధన తరగతులు జరుపబడతాయని గౌరవ మైనార్టీ విద్యా శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫారుక్ గారు తెలిపారని చెప్పారు ఈ అవకాశాన్ని మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గాజుల ఖాదర్బాషా కోరారు పూర్తి వివరాలకు సి ఈ డి ఎం. వెబ్సైట్. లేదా విజయవాడలో సి ఈ డి ఎం కేంద్ర కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# ఉపాధి హామీ పథకం రక్షణ కోసం- 12వ తేదీ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )



**గుత్తి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి న్యూస్**ఈరోజు స్థానిక గుత్తి మండలంలోని మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ మరియు విస్తృత ప్రచారం నిర్వహించబడిందని ఐద్వా మండల కార్య దర్శి రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకం రక్షణ కోసం 12వ తేదీ దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, ఉపాధి కూలీలకు పని దినాలు తగ్గించడం, కూలి రేట్లు పెంచకపోవడం, చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించడం జరిగింది. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పని దినాలు పెంచాలని,కూలి వేతనాలను వెంటనే పెంచాలని ఐద్వాగ డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జయలక్ష్మి,జయమ్మ,సావిత్రి, భాగ్య,రాములు, రమాదేవి, ఆదెమ్మ తదితరులు పాల్గొనడం జరిగినది.

# అధిక చార్జీలపై ఉక్కుపాదం కలెక్టర్, ఎస్పీ హెచ్చరిక

అంబులెన్స్ మాఫియాకు బ్రేక్

సోషల్ మీడియాలో అసత్య ప్రచారానికీ చట్టపరమైన చర్యలు




**బాపట్ల ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రైవేట్ అంబులెన్స్ సేవల పేరుతో ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన రవాణా చార్జీలకే సేవలు అందించాలని, ఒక్క రూపాయి అధికంగా వసూలు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.బుధవారం కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అంబులెన్స్ యజమానులు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగి మృతి చెందిన సందర్భాల్లో మృతదేహాన్ని గౌరవప్రదంగా స్వస్థలాలకు తరలించే బాధ్యత పూర్తిగా ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ ఆఫీసర్‌లదేనని వారు తేల్చిచెప్పారు.అంబులెన్స్ సేవల పేరుతో అదనపు రుసుములు వసూలు చేయడం, బాధిత కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయడం అసహ్యకరమైన చర్యగా అభివర్ణించారు. ప్రతి అంబులెన్స్‌లో ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికను తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై లైసెన్సు రద్దుతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.అంబులెన్స్ సేవలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే కలెక్టర్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నంబర్ 1967 లేదా 7702806804కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ, డీసీహెచ్ డాక్టర్ పద్మావతి, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.ఇటీవలి కాలంలో అంబులెన్స్ సేవలు, ఆసుపత్రుల పనితీరుపై సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేయడం పెరిగిపోతున్న నేపథ్యంలో -- అసత్య ప్రచారం చేసేవారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్, ఎస్పీ స్పష్టం చేశారు.ఎటువంటి ధృవీకరణ లేకుండా ప్రభుత్వంపై, అధికారులపై దుష్ప్రచారం చేయడం చట్టపరమైన నేరమని హెచ్చరించారు. ప్రజల్లో గందరగోళం, అపోహలు కలిగించే విధంగా పోస్టులు, సందేశాలు పంపితే ఐటీ యాక్ట్‌తో పాటు ఇతర చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ప్రభుత్వానికి సంబంధించిన అంశాలపై వార్తలు, సమాచారం ప్రచారం చేసే ముందు సంబంధిత అధికారుల నుంచి స్పష్టత తీసుకోవడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రజలకు న్యాయం -- అక్రమాలకు శిక్ష అనే ధ్యేయంతో జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

# డ్రగ్స్ తీసుకుంటే చేజేతులా జీవితాన్ని నాశనం చేసుకున్నట్లే..ఎమ్మెల్యే వసంత..!!










**జి.కొండూరు:( ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**మైలవరం పట్టణంలో డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమంలో విజయవాడ సీపీ ఎస్.వి రాజశేఖరబాబు, ఐపీఎస్, పోలీసు అధికారులతో పాటు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం పాల్గొన్నారు. విద్యార్థులు, ప్రజలు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా గళమెత్తారు. ప్రతిజ్ఞ చేశారు. సైకిల్ ను తొక్కి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...దేశాన్ని ప్రేమించే వారైతే డ్రగ్స్, మత్తుకు దూరంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు.'డ్రగ్స్ వద్దు బ్రో.. సైకిల్ తొక్కు బ్రో..', సిగరెట్టు– రోగానికి మొదటి మెట్టు.. గుట్కా– నరకానికి దగ్గరి దారి.. గంజాయి– శ్మశానంలో చోటు ఖరారు.. డ్రగ్స్– ఆ మూడింటికీ మించి..' అంటూ నినదించారు.ప్రతి విద్యార్థి, యువకుడు తన కుటుంబానికి, ఈ దేశానికి ఉపయోగపడాలన్నది కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు.గంజాయి, డ్రగ్స్ బారిన పడితే ఏదో ఒకరోజు పట్టుబడక తప్పదు. ఎన్‌డీపీఎస్ యాక్టు కింద అరెస్టయితే వారి జీవితంపై పిడుగు పడ్డట్లే..కనీసం పదేళ్ల జైలు శిక్ష పడుతుంది. జీవితంలో కీలక సమయం కోల్పోతారు.డ్రగ్స్, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు యువత, విద్యార్థుల జీవితాలను చిత్తు చేస్తున్నాయి. ఎన్నో దుష్పరిణామాలకు కారణమవుతున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం లేకుండా చేయడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసుకుంటే చేజేతులా జీవితాన్ని నాశనం చేసుకున్నట్లే. మీరు తీసుకునే డ్రగ్స్ మీకు, మీ కుటుంబానికే కాదు సమాజానికి, దేశానికీ నష్టమే. డ్రగ్స్‌కు దూరంగా..లక్ష్య సాధనకు దగ్గరగా ఉండాలన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఏపీ గంజాయి ఉత్పత్తి కేంద్రంగా, డ్రగ్స్ దిగుమతికి చిరునామాగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయి సాగు గణనీయంగా తగ్గిందన్నారు.స్నేహితులు, తెలిసినవారు ఒత్తిడి చేశారనో, ఆసక్తితోనో ఒకసారి మత్తుకు అలవాటు పడితే శారీరకంగా, మానసికంగానే కాదు మొత్తం జీవితాన్నే కోల్పోతారు .తల్లిదండ్రులు కూడా పిల్లల్ని నిరంతరం గమనిస్తూ ఉండాలి. వారి ప్రవర్తనలో తేడా కనిపిస్తే తల్లితండ్రులు వెంటనే అప్రమత్తం కావాలి. తక్షణమే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి దురలవాట్లను మాన్పించాలి." అని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సూచించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై ఎస్పీ సమీక్ష

గోవాడ బాలకోటేశ్వర స్వామి

ఆలయ సందర్శన -- భద్రతకు పటిష్ట చర్యలు



**బాపట్ల ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా అమర్తలూరు మండలం గోవాడ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఎస్పీ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలు, క్యూలైన్లు, భక్తుల రాకపోకల మార్గాలు, వ్రత మండపాలు, పార్కింగ్ ప్రదేశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ నెల 14 నుంచి 18 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు సుమారు లక్షన్నర మందికి పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని 13వ తేదీ సాయంత్రానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలకు విడివిడిగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా దిశానిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు.మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని, రద్దీ నియంత్రణకు అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రోన్ల ద్వారా నిఘా కొనసాగించాలని సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం హెల్త్ సెంటర్లు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, పటిష్ట బారికేడింగ్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎస్పీ హెచ్చరించారు.భక్తులు భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అధిక వేగంతో ప్రయాణించవద్దని ఎస్పీ సూచించారు.ఈ సమావేశంలో రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీఓ రామలక్ష్మి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నాగయ్య, సిఎఫ్ఓ అనుపమ, ఎంపిడిఓ శేషమాంబ, ఎంఆర్ఓ నెహ్రూబాబు, గోవాడ సర్పంచ్ విజయలక్ష్మి, ఆలయ చైర్మన్ రమేష్, ఈఓ విఠల్ శ్రీనివాస్ వర్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాల పరీక్షకు ఎవరూ అతీతులు కారు

..పీఠాధిపతి – డాక్టర్ ఉమర్ ఆలీషా

**కాకినాడ జిల్లా, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** సామాన్యుని మొదలుకొని తత్వవేత్తల వరకూ కాలం అందరినీ పరీక్ష పెడుతుందని కాల పరీక్షకు ఎవరూ అతీతులుకారని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. పీఠం 98 వ వార్షిక జ్ఞాన మహాసభల ముగింపు సందర్భంగా బుధవారం పిఠాపురం కాకినాడ ప్రధాన రహదారి నందుగల పీఠం ప్రధాన ఆశ్రమం వద్ద జరిగిన సభలో ఆలీషా సభ్యులకు అనుగ్రహ భాషణ చేసారు. తాత్వికులు యోగులు అందరూ కాలగమనంతో ప్రయాణం చేసిన వారేనని అన్నారు కాలానికి అతీతంగా ప్రయాణించే జీవి ఏదీ ఈ సృష్టిలో లేదని వెల్లడించారు. ఆధ్యాత్మిక తాత్విక జ్ఞానాన్ని పెంపొందించు కోవడం ద్వారా కాలం పెట్టే పరీక్షలను తట్టుకునే శక్తి మానవుడికి లభిస్తుందని అన్నారు. అసూయ, ద్వేషం, పగ, దుష్టత్వ భావాలు, మానవ జీవన వ్యవస్థను అస్తవ్యస్తం చేయడం వలన మానవత్వం అంతరింప చేసే మృగాలుగా మానవులు మారిపోతున్నారని ఆధ్యాత్మిక, తాత్విక అమృతం పొందడం ద్వారా మానవత్వ పరిమళాలు సమాజంలో విస్తరింప చేయాలని ఆలీషా సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పీఠం చేపట్టిన "నా మొక్క – నా శ్వాస" కార్యక్రమంలో ప్రతి సభ్యుడూ పాల్గొని తమ వంతుగా ఒక్కో మొక్కను నాటి వాటిని సంరక్షించాలని పిలుపుని చ్చారు. నాటే ప్రతి మొక్కా ఒక్కో ఆక్సిజన్ సిలిండర్ తో సమానమని అన్నారు.అనంతరం తత్వమార్గం ఆధ్యాత్మిక డైరీ, ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ బ్రోచర్, సమాచారదర్శిని తెలుగు, హిందీ బ్రోచర్, నూతన సభ్యులకు సమాచారం బ్రోచర్ లను ముఖ్య అతిథుల సమక్షంలో పీఠాధిపతి సభలో ఆవిష్కరించారు.సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పిఠాపురం మాజీ శాసనసభ్యుడు ఎస్. వి. ఎస్.ఎన్. వర్మ మాట్లాడుతూ మానవుడు గురువును ఆశ్రయించి భ్రాంతిశక్తులను తొలగించుకున్నప్పుడు తనలోని పరమాత్మను దర్శించు కోగలుగుతాడని తెలిపారు. సూఫీ తత్వ వేత్తలైన ఈ పీఠాధిపతులు జ్ఞాన మహా సభల ద్వారా బ్రహ్మ విద్య నేర్పుతూ విశ్వ మానవ శ్రేయస్సు కొరకు పాటుపడుతున్నారని కొనియాడారు. పీఠాధిపతి ద్వారా తాత్విక జ్ఞానాన్ని పొందిన శిష్యులు ఆ జ్ఞానాన్ని మరింత మందికి పంచాలని సూచించారు. నా మొక్క నా శ్వాస పేరుతో పీఠం సభ్యులతో మొక్కలు నాటిస్తూ వాటిని సంరక్షిస్తూ అహర్నిశలు పర్యావరణ పరిరక్షణ కొరకు విశేషంగా కృషి చేస్తున్న పీఠాధిపతి సేవలను కొనియాడారు.అనంతరం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు, రెడ్ క్రాస్ గ్రీన్ ఫీల్డ్ బ్లైండ్ స్కూల్ విద్యార్థులు మరియు కాకినాడ ఉమా మనోవికాశ కేంద్రం విద్యార్థులకు స్కాలర్షిప్స్, పక్షుల ఆహారం కొరకు తయారు చేసిన ధాన్యపు కుచ్చులను సభలో పంపిణీ చేశారు.సభలో పాల్గొన్న అహ్మద్ అలీషా, పింగళి ఆనంద కుమార్, జి. రామ ప్రసాద్, షేక్. అమీర్ భాషా, యర్రంశెట్టి ఉమా మహేశ్వరరావు,తదితరులు మాట్లాడుతూ గురువును ఆశ్రయించి గురుపథంలో పయినించి జ్ఞాన సాధన చేయువారికి ఆత్మతత్వం తెలియబడుతుందని తెలిపారు. తాత్విక జ్ఞానం పొందడం ద్వారా మనసు శుభ్రపడుతుందని పేర్కొన్నారు. మానవుడు భ్రాంతి శక్తుల నుండి బయటపడాలంటే పీఠాధిపతి అందిస్తున్న ధ్యాన, జ్ఞాన, మంత్ర శక్తుల తో కూడిన త్రయీ సాధనను అవలంబించాలని పేర్కొన్నారు. పీఠం నిర్వహిస్తున్న తాత్విక బాలవికాస్ ద్వారా ఆధ్యాత్మిక తరగతుల్లో శిక్షణ పొందిన చిన్నారుల ప్రసంగాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా సినీ దర్శకుడు వంశీ కృష్ణ, సినీ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ దంపతులు, పెద్దాపురం ఆర్ డి ఒ, కె. రమణి, నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షులు ఎగ్గిన నాగబాబు, ఆర్ టి ఎ మెంబర్ చింతా ఉమామహేశ్వరి, జి వి ఎస్ కె. ఫార్మా అధినేత డాక్టర్ కిషోర్ కుమార్ దంపతులు, బౌద్ధ మత ప్రతినిధి రత్నం, కాకినాడ మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ అలియాస్ గున్ని, తదితరులు పీఠాధిపతిని దర్శించుకున్నారు.సభలో నిర్వహించిన సంగీత విభావరిలోసినీ నేపథ్య గాయని లావణ్య, అంధ విద్యార్థినులు, మరియు ఎ.ఉమ బృందం ఆలపించిన కీర్తనలు సభికులను రంజింప చేసాయి.ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, సెంట్రల్ కమిటీ సభ్యులు, ఎవివి. సత్యనారాయణ, ఎన్టీవీ వర్మ, స్వర్ణలత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి కలెక్టర్ భరోసా

### గుండెపోటుతో మృతి చెందిన నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కలెక్టర్

**బాపట్ల ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** గుండెపోటుతో మృతి చెందిన కర్లపాలెం మండలం చింతాయపాలెం పంచాయతీ రాళ్లచెరువు ప్రాంతానికి చెందిన నిరుపేద నక్కా నాగేశ్వరరావు కుటుంబానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అండగా నిలిచారు. బుధవారం బాధిత కుటుంబాన్ని నేరుగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు.రాళ్లచెరువు సమీపంలో గుడిసెల్లో జీవనం సాగిస్తున్న ఎస్టీ యానాది కుటుంబాల పరిస్థితులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. నాగేశ్వరరావు మృతితో ఆవేదనలో ఉన్న కుటుంబ సభ్యులతో కొంతసేపు గడిపి వారి జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చినా నేను మీకు ఉన్నాను... నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చు అని కుటుంబానికి ఆయన భరోసా ఇచ్చారు.రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు,



బియ్యం బస్తా, దుస్తులు, కూరగాయలు, కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు, టార్పాలిన్ పట్టాలను కలెక్టర్ స్వయంగా అందజేశారు. అదే ప్రాంతంలోని మిగిలిన నాలుగు నిరుపేద కుటుంబాలకు కూడా అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు.నాగేశ్వరరావు రోజువారీ కూలీగా కాల్వల్లో చేపల వేట, పొలాల్లో ఎలుకలు పట్టడం ద్వారా రోజుకు రూ.300––400 మాత్రమే సంపాదించేవాడని కుటుంబ సభ్యులు కలెక్టర్‌కు వివరించారు. ఇద్దరు కుమార్తెలకు వివాహాలు జరిగాయని, కుమారుడు నాగేంద్రబాబు డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడని తెలిపారు.ఆసుపత్రికి తరలించే సమయంలో పేదరికం కారణంగా సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదురైన విషయాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. మృతి చెందిన నాగేశ్వరరావు మరణ ధ్రువీకరణ పత్రాన్ని అక్కడికక్కడే కుటుంబానికి అందజేశారు. వితంతు పింఛన్ వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆ కుటుంబాలకు నివాస స్థలం, గృహ మంజూరు చర్యలు తక్షణమే చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, తహసిల్దార్ శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీని గౌరవించడం వైసిపి వారికి తెలియదు

### సభలో గోల! వాకౌట్ చేయడం దేనికి సంకేతం!



**ఫిబ్రవరి 11 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** ప్రజా సమస్యలు పట్టవు, సమస్యలపై చర్చించడం వారికి ఇష్టం ఉండదు, ప్రజలు ఛీ కొట్టి తిరస్కరించినా ప్రతిపక్ష హోదా మాత్రం కావాలి అని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, రోజా ఆర్ఫ్ ఉసేనిలు పేర్కొన్నారు. తొలి రోజు ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలను వైసిపి ఎమ్మెల్యేలు వాకౌట్ చేయడంతో బుధవారం వారు పాత్రికేయుల సమావేశం ద్వారా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి రోజు 11 మంది ఎమ్మెల్యేలు పట్టుమని 11 నిమిషాలు కూడా అసెంబ్లీలో కూర్చోలేకపోయారని గవర్నర్ ప్రసంగాన్ని అడుగడుగునా అడ్డుకొని, గోల చేసి వాకౌట్ చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. నాడు అధికారం అడ్డుపెట్టుకొని రాష్ట్రాన్ని ల్యాండ్, శ్యాండు , వైను మైనులతో పాటు అన్ని రకాలుగా దోచుకొని దాచుకొని నేడు తిరుమల తిరుపతి దేవస్థానంలో చేసిన కల్తీ నెయ్యి పాపాన్ని ప్రజల నుండి తప్పుదోవ పట్టించేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవ చేశారు. అసెంబ్లీని గౌరవించడం చేయలేదు కాని ప్రతిపక్ష హోదా మాత్రం కావాలి, అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్న 11 మంది వైసిపి ఎమ్మెల్యేల జీతభత్యములను రద్దు చేసి ప్రజాధనాన్ని కాపాడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోరారు.

## ఊరిబడిలో విద్యార్థులను చేర్పిద్దాం!..

### ప్రభుత్వవిద్యారంగాన్ని కాపాడుకుందాం!..యు.టి.ఎఫ్!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి)**ఊరిబడిలో విద్యార్థులను,చేర్పిద్దాం,ప్రభుత్వ విద్యారంగాన్నికాపాడు కుందాం మని,ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫేడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా! పోలవరం,జిల్లా గౌరవ అధ్యక్షులు పండా కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం పోలవరం జిల్లా అధ్యక్షులు సోడే నాగేశ్వరరావు, అధ్యక్షతన నాలుగు మండలాల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం,నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ!బడిఈడు కలిగిన పిల్లలందరూ మనప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించే దానికోసం ఉపాధ్యాయులుగా,మనంప్రత్యేక బాధ్యతలుతీసుకోవాలన్నారు.తల్లిదండ్రులకు ప్రభుత్వ బడిపట్ల నమ్మకాన్ని కల్గించే బాధ్యతలు తీసుకోవాలని,కోరారు.సమాజం వద్దకువెళ్దాం,ప్రభుత్వ పాఠశాలను పరిరక్షిద్దాం.ఈపనిలో ఉపాధ్యాయ మిత్రులందరూ భాగస్వామ్యం కావాలని కోరారు.ఈకార్యక్రమం లో కూనవరం మండల అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు ఎ నాగేశ్వరావు,పి. కన్నారావు, చింతూరు మండల అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు బి ముత్తయ్య, సోమరాజు,వి.ఆర్.పురం మండల ప్రధాన కార్యదర్శి ఎన్ జగదీష్, గౌరవ అధ్యక్షులు ఎన్ రామకృష్ణ, కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్ యన్ ప్రసాద్,పాల్గొన్నారు.

# రైతులకు నీరు అందించే ఎత్తిపోతల పథకం విషయంలో రాజకీయం చేస్తున్నారు

### ఈ.ఈ. ప్రకటనలు అబద్ధాలు, దేవాలయంలో ప్రమాణానికి సిద్ధం. కైగాల రాంబాబు

**తాళ్లపూడి , ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి న్యూస్ :** రైతులకు నీరు అందించే ఎత్తిపోతల పథకానికి సంబంధించిన అధ్యక్ష పదవి విషయంలో రాజకీయం చేస్తున్నారని ఏ.పి.ఎస్.ఐ.డి.సి అధికారులు, మరి కొంత మంది టీడీపీ నాయకులు కలిసి దురుద్దేశం తో చేస్తున్న విషయమని వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం ఇప్పటి వరకు అధ్యక్ష కార్యదర్శులు గా పని చేసిన కైగాల రాంబాబు, ఆత్కూరు రాంబాబు లు ఆరోపించారు. బుధవారం వేగేశ్వరపురం లో స్కీమ్ రైతులు ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు కైగాల రాంబాబు మాట్లాడుతూ అధికారి గురవయ్య గతం నుంచి కాలువ విషయం లో ఇబ్బంది పెడుతూనే ఉన్నారని అన్నారు. నేను తెలుగుదేశం పార్టీ కి చెందిన వాడి నే కానీ కొంత మంది టీడీపీ వర్గాలు తన పై అసత్య ఆరోపణలు చేసారని అన్నారు. 41 జి.ఓ స్టే ను టీడీపీ పెద్దలు చెప్పి నందుకే కోర్టు



నుంచి తొలగించానని, పదవి నుంచి తప్పు కోవడానికి సిద్ధమేనని అన్నారు. కానీ ఈ.ఈ. గురవయ్య మరియు బల్లిపాడుకు చెందిన నాయకులు కాకర్ల శ్రీను, తదితరులు చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. 25 సంవత్సరాలు నుండి అధ్యక్ష పదవి చేసిన తనపై గౌరవం ఉంచకుండా తాళాలు పగలగొట్టి, రికార్డులు మాయం చేయడానికి కుట్రపన్నారని అన్నారు.25 సంవత్సరాలు నుండి రికార్డులన్ని ఉన్నాయో లేవో తనకు అనుమానం కలుగు తుందని అన్నారు. స్కీమ్ పరిధి లోకి వచ్చే కొంతమంది రైతులు మాట్లాడుతూ కాలువ నీరు సమయానికి సవ్యంగా వచ్చిందంటే రాంబాబు వల్లే నని దీనిని రాజకీయం చేసి రైతుల మధ్య వివాదం పెడుతున్నారని అన్నారు. స్కీమ్ కార్యదర్శి ఆత్కూరి రాంబాబు మాట్లాడుతూ, నోటీస్ ఇచ్చినా స్కీమ్ దగ్గరకు అధ్యక్షులు రాలేదని అధికారులు చెప్పటాన్ని వ్యతిరేకించారు. కార్యదర్శిగా తనకు కూడా సమాచారం ఇవ్వాలని, ఈ.ఈ. నిబంధనల కు వ్యతిరేకంగా వ్యవహరించారని అన్నారు. అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ ఈ.ఈ. చెప్పినవన్నీ ఆబద్ధాలని, అవసరమైతే గ్రామంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమన్నారు . కొత్త కమిటీ వేయాలంటే, బహిరంగంగా రైతుల తో సమావేశం పెట్టి రాజకీయ ప్రమేయం లేకుండా కొత్త కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దుకురి సతీష్, వల్లభని సుబ్బారావు, తైలం పోసారవు, దూసనపుడి వెంకటస్వామి, తైలం బాబ్జీ,మాటిరెడ్డి నాగయ్య, మద్దుకురి ప్రసాద్, వల్లభని శ్రీధర్, మీసాలు అబ్బులు తదితరులు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు

## తొండపాడు రంగనాథ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**గుత్తి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి గుత్తి:** గుత్తి మండలం తొండపాడులో వెలిసిన బొలికొండ రంగనాథ స్వామి ఆలయంలో ఈవో శోభఆధ్వర్యంలో బుధవారం ఉదయం హుండీ లెక్కింపు నిర్వహించారు. గతేడాది అక్టోబర్ నుంచి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. ఈ లెక్కింపులో రూ. 14,97,832 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**ఏపీ ట్రాన్స్కో వారి టవర్ నిర్మాణం , విద్యుత్తు లైన్లు మరమ్మత్తులు , కండక్టర్ రీప్లేసింగ్ ఇతర మరమ్మత్తులు చేయుటకు లోలుగు సబ్ స్టేషన్ , పొందూరు సబ్ స్టేషన్స్ పరిధిలో రేపు శుక్రవారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ పరిధిలో గల లోలుగు ఇండస్ట్రియల్ ఫీడర్, కొంచాడ ఇండస్ట్రియల్ నందివాడ ఫీడర్ , బాణం ఫీడర్, కృష్ణాపురం ఫీడర్స్ లో గల లోలుగు, ఇండస్ట్రియల్స్ ,బురిడి కంచరం, నందివాడ, నరసాపురం అగ్రహారం, అన్నంపేట, కేసవదాసపురం బాణం, తానేశీ, బాపి రాజుపేట, దల్లిపేట, పుల్లాజీపేట, రాపాక, కోటిపల్లి, ఇల్లయ్యగారి పేట, వి ఆర్ గూడెం,వావిలిపల్లి పేట, కృష్ణాపురం, రాపాక జంక్షన్, ఎరుకుల కాలనీ తదితర గ్రామాలకు శుక్రవారం నాడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించవలసనదిగా కోరారు.

## టీడీపీ యువ నాయకులు సూర్య.. ఫ్లెక్సీల చించివేత



**ఫిబ్రవరి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రశాంతంగా ఉండే ప్రొద్దుటూరు పురపాలక పరిధిలోని మండలంలో వివిధ మున్సిపల్ వార్డుల్లో కొందరు కావాలనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని, సహించేదిలేదని టీడీపీ యువ నాయకులు భూమిరెడ్డి సూర్య ప్రతాప్ రెడ్డి, హెచ్చరించారు.ఇటీవల టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి పట్టణం అంతా ఫ్లెక్సీలు వేసిన టీడీపీ యువ నేత సూర్య కడప జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే తనయుడు కొండారెడ్డి పేరుతో శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ,నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం తెల్లవారుజామున చించేశారు.ప్రొద్దుటూరులో కవ్వింపు చర్యలు సరికాదని, ప్రశాంత పట్టణంలో రెచ్చగొట్టే చర్యలు దుష్పరిణామాలకు దారితీస్తా యని, బ్యానర్లను ధ్వంసంచేసినవారిని తక్షణం అరెస్ట్ చేయాలని టిడిపి యువ నాయకులు సూర్య డిమాండ్ చేశారు.

## అనంతపురం జిల్లా ఉరవకొండ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ప్రెస్ మీట్

### రాష్ట్ర ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డ విశ్వేశ్వరరెడ్డి,



–అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం నిరుత్సాహపరిచింది,
–గవర్నర్ చేత బడ్జెట్‌లో మళ్లీ అబద్ధాలే చెప్పించారని ఆరోపణ,
–రూ.3.2 లక్షల కోట్ల అప్పులు ఎవరికిచ్చారో చెప్పాలన్న డిమాండ్,
రాజ్యాంగ పదవిలో ఉన్న గవర్నర్‌తో అసత్యాలు చెప్పించారు,
–కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని వ్యాఖ్య,
–ఏపీలో అశాంతి పరిస్థితులు నెలకొన్నాయని విమర్శ,
మహిళా సాధికారతకు భంగం కలిగిందని ఆరోపణ,
–రైతులకు గిట్టుబాటు ధరలు లేవని ఆందోళన
–ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక విద్యార్థులు నష్టపోతున్నారని విమర్శ,
–జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం,
–శ్రీశైలం లో శివ మాలధారన స్వాములపై పోలీసులు లాఠీ ఛార్జ్ దారుణం,
–చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు,
–చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలోని అన్ని ఆలయాలను భ్రష్టు పట్టించాడు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు.

# వాహనదారులు భద్రతా నిబంధనలు పాటించాలి

### ఎస్సై టి రామకృష్ణ




**తాళ్లపూడి, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణం చేయడం, అదే విధంగా వాహనాలు నడిపే మైనర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఎస్ఐ టి రామకృష్ణ యువ ప్రెస్ టీం సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై టి రామకృష్ణ తాళ్లపూడి మార్కెట్లో ఉన్న దుకాణాల ఎదుట అడ్డగోలు పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని, భద్రతా నిబంధనలను పాటించాలని, అలా కాకుండా మద్యం సేవించి వాహనం నడిపితే అపరాధ రుసుము తోపాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని వాహనదారులను హెచ్చరించారు. నిబంధనలను పాటించకుండా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపితే కోర్టు మెట్ల ఎక్కాల్సిందే నడిపిన వ్యక్తికి 30 రోజులు జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే తాళ్లపూడి బస్టాండ్ సమీపంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న ఒక మైనర్ యువకుడికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా అధిక లోడుతో వాహనాలు పట్టుబడితే 20 వేల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. హెల్మెట్ లేకపోవడం, లైసెన్స్, ఇన్సూరెన్స్, త్రిబుల్ రైడ్, మద్యం సేవించడం తదితర కేసుల్లో ఇరుక్కుంటే 1000 రూపాయల నుండి 10,000 రూపాయల వరకు జరిమానా విధించబడనని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మహాశివరాత్రి నేపథ్యంలో నిత్యపూజకోన ను సందర్శించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేసిన జిల్లా ఎస్.పి



**ఫిబ్రవరి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఈ నెల 15 న మహాశివరాత్రి పర్వదిన నేపథ్యంలో సిద్దవటం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిత్యపూజకోనలోని నిత్యపూజ స్వామి ఆలయాన్ని బుధవారం జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాధ్ ఐ.పి.ఎస్ సందర్శించారు. మహాశివరాత్రి నాడు పెద్దఎత్తున భక్తులు తరలి రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాశీగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఒంటిమిట్ట సి.ఐ నరసింహరాజు ను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్.పి వెంట రాజంపేట ఎ.ఎస్.పి మనోజ్ రామనాథ్ హెగ్డే, రాజంపేట సబ్ కలెక్టర్ శ్రీమతి భావన, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు యు.సదాశివయ్య, ఈదురు బాషా, ఒంటిమిట్ట సి.ఐ నరసింహరాజు, నందలూరు ఎస్.ఐ మల్లిఖార్జున రెడ్డి, సిద్దవటం ఎస్.ఐ పి.హారిక ఉన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం ఏం.పి.యు.పి స్కూల్ కొంచాడ ,మహాత్మాగాంధీ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దృష్టి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించారు. జిల్లా అందత్వ నివారణా సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కళ్ళద్దాలని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడివలస పి.హెచ్.సి వైద్య అధికారి నవీన్ , కింతలి పి.హెచ్.సి నేత్రాధికారి బి రామచంద్ర రావు ,వైద్య సిబ్బంది ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజకీయ స్వార్థం కోసం మనుషుల మధ్య విద్వేషం పెంచుతున్నారు -- జెవివి




**ఫిబ్రవరి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాజకీయ స్వార్థం కోసం మనుషుల మధ్య విద్వేషం పెంచుతున్నారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాలేష సాహెబ్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజిలో "హూ యామ్ ఐ" కార్యక్రమం ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాలేషా మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న ఎనిమిది వందల కోట్ల మంది ఏక కణం నుంచి వచ్చారని, ఈ విషయాన్ని డార్విన్ తన ఆరిజిన్ అఫ్ స్పిసిస్ గ్రంధంలో వివరించారని, కానీ మనం ఇప్పటికీ కులం, మతం పేరుతో విభజన చెంది ఒకరిని ఒకరు ద్వేషించుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికీ రాజకీయ దురుద్దేశ్యంతో చింపాంజీ నుంచి, కోతి నుంచి మానవ పరిణామం చెందడాన్ని మేము చూడలేదు కాబట్టి మేము నమ్మమని వితండవాదం చేస్తున్నపాలకులు ఉన్న తరుణంలో, జీవ పరిణామంను పాఠ్యపుస్తకములు నుంచి తొలగించిన సందర్భంలో దీని అవసరాన్ని, డార్విన్ చెప్పిన సత్యాన్ని ప్రజలకు వివరించేందుకు విద్యార్థులలో అవగాహన కార్యక్రమాలను జేవివిగా చేస్తున్నామని డాక్టర్ కాలేషా అన్నారు. మానవులు హోమో సేపియన్స్ అనే తెగగా ఆఫ్రికాలో ఏర్పడి ఈ భూప్రపంచం అంతా విస్తరించారని, కానీ ఇప్పుడు దేశాల పేరుతో శత్రుత్వం ఏర్పరుచుకొని మనం అంతా ఒక్కటే అనే సత్యాన్ని మరిచిపోతున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి మనిషి రంగులు ఏర్పడతాయని సైన్సు వివరిస్తుంటే మనం చర్మ రంగులను బట్టి మనిషి ఉన్నత్తుడు, కాదు అనే తేడాలను చూపుతున్నామని వివరించారు. ఇలా దేశం పేరుతో, రంగు పేరుతో, మతం పేరుతో, కులం పేరుతో మనలో మనం కొట్లాడుకుంటుంటే, చంపుకుచస్తుంటే కార్పోరేట్ దోపిడీ దారులు మనల్ని దోచుకుంటున్నారని తెలిపారు. కావున మనుషులంతా ఒకటే అనే భావన కలిగిన నాడు మనం సమైక్యంగా అభివృద్ధి చెందుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర కమిటి సభ్యులు సునీత, జిల్లా గౌరవ సలహాదారులు గోపినాథ రెడ్డి, జెవివి నాయకులు, రాజేష్, హేమంత్ కుమార్, జి టి ఈశ్వరయ్య, రవిబాబు, వరలక్ష్మి, కాలేజి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన ఉపాధ్యాయులు

– పేద విద్యార్థినికి ఆర్థిక చేయూత

– ఆసుపత్రి పాలైన విద్యార్థినికి రూ. 60 వేల ఆర్థిక సహాయం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన పొందూరు మండలం లోలుగు కేజీబీవి విద్యార్థినికి పొందూరు మండలంలో ఉపాధ్యాయులు అండగా నిలిచారు. ఉపాధ్యాయులు అందించిన మొత్తం రూ. 66 వేలును బుధవారం ఉదయం ఏం.ఈ. ఓ చేతుల మీదుగా అందించారు. కేజీబీవి లో 6 వ తరగతి చదువుతున్న తొగరాపు హర్షిత తీవ్ర అనారోగ్యానికి గురైంది . ఆసుపత్రిలో చికిత్స కు రూ. 2.50 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. విద్యార్థిని తల్లి నిర్మలా లోలుగు ప్రాథమిక పాఠశాలలో ఆయాగా పనిచేస్తుండటంతో విషయం తెలిసిన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని పరిస్థితిని ఉపాధ్యాయ గ్రూప్ లో పెట్టారు.స్పందించిన మండలంలో మండలంలో ఉపాధ్యాయులు తన వంతుగా సహాయాన్ని అందజేశారు. ఈ 66,011 అందజేసి తమ వంతు సహకారాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని మండల విద్యాశాఖ అధికారులు వాగ్దేవి , రాజారావు ల చేతులమీదుగా విద్యార్థిని తల్లి నిర్మలకు అందజేశారు. తమకు సహాయాన్ని అందజేసిన వారందరికీ నిర్మలా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం రమణారావు ,సి.హెచ్ విజయబాల ,వాసుదేవ రావు ,ఉపేంద్ర , ఏ రవి ,కృష్ణారావు , జవహర్ ,బి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో చర్చించాలి.

ఆదివాసి గిరిజన సంఘం

రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ. అశోక్ డిమాండ్.



**ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి లోకేష్ :** రంపచోడవరం:రంపచోడవరం కేంద్రంగా ఆశ్రమ ఉన్నత పాఠశాల దేవరపల్లి లో ఆదివాసి గిరిజన సంఘం పర్యటన చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి అనేక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కల్తీ ఆహారం తినటం వల్ల జరిగిన పరిణామాలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వారి అనారోగ్య పరిస్థితికి కారణమైన అనేక విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎ .అశోక్ మాట్లాడుతూ"రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన విద్యార్థులకు విద్య, వైద్యం , మౌలిక సదుపాయాల కోసం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు చర్చించాలని, గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ధరలకు అనుకూలంగా మిస్ చార్జీలు పెంచాలని,ఏజెన్సీలో ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లు నియమించాలని, పాఠశాల , హాస్టళ్లు నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని, నాణ్యమైన సరుకులు విద్యార్థులకు అందించాలని , ప్రహరీ, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా, నామమాత్రపు సౌకర్యాలతో కొనసాగిస్తూ... పై స్థాయి అధికారులు పర్యవేక్షణ లేకుండా ప్రభుత్వం తప్పుని కప్పిపుచ్చుకోవడం కోసం కింది స్థాయి అధికారులు అధికారులను తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లె రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తీగల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి గురించి మాట్లాడే నైతికత వైసీపీకి లేదు = లింగారెడ్డి

**ఫిబ్రవరి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రొద్దుటూరు – కంభం, నంద్యాల – కర్నూలు రైలు మార్గం ఏర్పాటు పనులపై దృష్టి సారించాలని కోరారు. గతంలో కడప – బెంగళూరు రైలు మార్గం కోసం 2014–19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం పెండ్లిమర్రి వరకు పనులు నిర్వహిస్తే వైసీపీ ప్రభుత్వం ఆ పనులను అటకెక్కించిందని విమర్శించారు. కడప నుంచి పులివెందుల, ముదిగుబ్బ మీదుగా కదిరి కి రైలు మార్గం పూర్తి చేయడం వలన కడప నుంచి బెంగుళూరు కు నేరుగా రైలు సౌకర్యం వుండేదని, కానీ ప్రస్తుతం మచిలీపట్నం – ధర్మవరం ఎక్స్ప్రెస్ ట్రైన్ వెళ్తున్న మార్గంలో నూతన రైలును బెంగుళూరు కు కేటాయించడం వలన ప్రస్తుతం ప్రొద్దుటూరు, కడప, యర్రగుంట్ల నుంచి బెంగుళూరు వెళ్లే ప్రజలకు ప్రయోజనకరమన్నారు. అదేవిధంగా నంద్యాల నుంచి పాణ్యం వరకు రైలు మార్గం ఏర్పాటు చేసి, కర్నూలుకు కనెక్టివిటీ చేయడం వలన హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికులకు దూరం తగ్గుతుందని వివరించారు. దీంతో పాటు ప్రొద్దుటూరు నుంచి మైదుకూరు, పోరుమామిళ్ల మీదుగా గిద్దలూరు వరకు రైలు మార్గం ఏర్పాటు చేసి, కంభం వరకు రైలు సదుపాయం వుంటే విజయవాడ కు వెళ్లే ప్రయాణికులకు దూరం తగ్గుతుందని తెలిపారు. కాగా తిరుమల ఎక్స్ప్రెస్ ట్రైన్ కూడా కడప, తిరుపతి, విజయవాడ మీదుగా వైజాగ్ వెళ్తుందని, నీటి కోసం ఈ ట్రైన్ ను కొండాపూరంలో నిలిపే బదులు యర్రగుంట్ల లో నిలిపితే ప్రయోజనకరమని వివరించారు. అదే విధంగా ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ లో యర్రగుంట్ల రైల్వే స్టేషన్ తరహాలో పెయిడ్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని కోరా రు. ప్రస్తుత. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల సమన్వయంతో ఇవి సాకారం అవుతాయని ఆశా భావం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు కామిశెట్టి బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని, గత వైసీపీ పాలనలో నష్టాల్లో వున్న కారణంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయాలని యోచిస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుండి 2వేల కోట్ల రూపాయల నిధులు తెప్పించుకొని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను లాభాల్లోకి తీసుకుని




వచ్చి, ప్రైవేటీకరణ కాకుండ ఆపారని వివరించారు. కాగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన 12 వందల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ కూడా కూటమి ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థులకు ప్రయోజనం కల్పించిందని తెలిపారు. వైజాగ్ ను ఏఐ హబ్ గా చేయడంతో పాటు, వైజాగ్ లో మెట్రో రైల్వే ప్రారంభిస్తూ 40 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు, 60 శాతం అంతర్జాతీయ ఫైనాన్స్ సంస్థల సహకారంతో ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో అధ్వాన్నంగా వున్న రోడ్ల స్థానంలో కూటమి ప్రభుత్వం నూతన రోడ్డు మంజూరు చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూనపూరి రాము నాయుడు, టప్పా మహబూబ్ బాష పాల్గొన్నారు.

# దాడి చేసిన హాత్యకు కుట్ర పన్నిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఫిబ్రవరి 11 బి లోకేష్ ప్రజా జ్యోతి రిపోర్టర్ :** రంపచోడవరం మండలం నర్సాపురం గ్రామంలో పంచాయతీ పేరుతో పిలిపించి పథకం ప్రకారం పోడియం అరుణకుమారి మరియు మరి కొంతమందిని విచక్షణ రహితంగా దాడి చేసి కొట్టడం జరిగింది. ప్రాణ భయంతో ఇంట్లో వెళ్లి తలుపులు వేసుకున్న వారిని కూడా బయటకు రప్పించుకొని విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచి హత్య చేసే కుట్ర పన్నిన నరసాపురం గ్రామ పెద్దలు, మైనింగ్ మాఫియా, నల్ల రాయి క్వారీ బినామీ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు బాధితుల కుటుంబాలు బుధవారం నాడు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు జాయింట్ కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయడం జరిగింది. తీవ్రంగా గాయపడి రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పొడియం అరుణకుమారి ను ఆదివారం సంక్షేమ పరిషత్ మరియు భారత్ ఆదివాసి పార్టీ సభ్యులు పరామర్శించి బాధితులు తరఫున అండగా ఉంటామని ధైర్యం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ ఆదివాసుల్ని పావుగా వాడుకుంటూ ఆదివాసులు ఆదివాసులే కొట్టుకునేటట్లు చంపుకునేటట్లు ప్రోత్సహిస్తున్నారని ఆదివాసులు అందరు సమన్వయం పాటించాలని, ఎటువంటి గొడవలు ఉన్న శాంతియుతంగా చర్చించుకోవాలని వారు కోరారు. దాడి చేసి హత్య చేయాలని కుట్ర పన్నిన వారిని ఎవరిని వదిలిపెట్టబోమని చట్టం ప్రకారం శిక్షించే వరకు శాంతియుత న్యాయపోరాటం చేస్తామని వారు బాధితులకు భరోసా ఇచ్చారు. రంపచోడవరంలో అధికార యంత్రాంగం మైనింగ్ మాఫియాతో కుమ్మకవటం వలన, లా అండ్ ఆర్డర్ కాపాడాల్సినటువంటి పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరించడం వలనే ఇటువంటి సంఘటనలు చోటు






చేసుకుంటున్నాయని వారు అన్నారు. బాధితులు క్వారీ వల్ల జరుగుతున్న నష్టం గురించి ఫిర్యాదు పెట్టడం వలన, క్వారీలో జరుగుతున్న నిధులు అవినీతిపై ప్రశ్నిస్తున్నందుకే హత్యకు కుట్ర చేశారని, పంచాయతీ అంటే పెద్దమనుషులు శాంతియుతంగా నిర్వహించే సమావేశం అని పెద్దలే హింసకు అవకాశం ఇస్తే ప్రజలకు ఎక్కడ న్యాయం జరుగుతుందని దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే దశల వారి ఉద్యమాలు చేపడతామని అన్నారు.

ఏ డాక్టర్ కరెక్ట్ !? రిపోర్టు మార్చేసిన డాక్టర్లు!

రంపచోడవరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పొడియం అరుణ కుమారి మాట్లాడుతూ తనపై దాడి జరిగిన తర్వాత నరసాపురం చేసుకున్నామని అనంతరం ఎద భాగంలో, ప్రకటిమొక్కల్లో నొప్పి తగ్గకపోతే రాత్రి రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో జాయిన్ అవ్వటం జరిగిందని రాత్రిపూట ఎక్స్రే తీసి ప్రకటముక విరిగిందని డాక్టర్ గారు చెప్పడం జరిగింది, కానీ ఉదయం పూట వచ్చిన డాక్టర్ మళ్లీ ఎక్స్రే తీయించి ఏమీ లేదు అని అన్నారు, మరి రాత్రి డాక్టర్ గారు ఎందుకలా అన్నారని అడిగితే ఆయన మిడిమిడి జ్ఞానం ఉన్న డాక్టర్ , మీరు అతనితోనే వైద్యం చేయించుకోండి అంటూ దురుసుగా ప్రవర్తించారని, ఇంతకీ ఏ డాక్టర్ కరెక్టు ఏ డాక్టరు రాంగ్ , ఇటువంటి డాక్టర్ల వలన రోగులకు నిజమైన వైద్యం అందుతుందా అని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. కేసు యొక్క తీవ్రతను తగ్గించడం కోసమే హాస్పటల్లో కూడా ఇలాంటి కుట్రలు చేస్తున్నారని దీనిపై ఉన్నత వైద్యాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, భారత్ ఆదివాసి పార్టీ నాయకులు మద్దేటి అంజిరెడ్డి, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పీఠ ప్రసాద్, చోడి ఏడుకొండలరావు దొర, కంగాల అబ్బాయి దొర,కలుముల ప్రసాద్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# హత్యయత్నం కుట్ర పై సమగ్ర విచారణ జరపాలి

కుట్ర వెనకాల దాగి ఉన్న ది ఎంతటి వారైనా ఆదివాసి సంక్షేమ పరిషత్ వదిలిపెట్టదు.

హింసను ప్రేరేపించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ఫిబ్రవరి 11 బి లోకేష్ ప్రజా జ్యోతి రిపోర్టర్ :** గత కొంతకాలంగా రంపచోడవరం మండలం నర్సాపురం గ్రామంలో నల్లరాయి క్వారీ కి సంబంధించి క్వారీ వల్ల నష్టపోతున్న బాధితులు చేస్తున్న శాంతియుత న్యాయపోరాటంలో భాగంగా బాధితులు అనేకమార్లు దాడులకు గురవుతూ వచ్చారని, ఇప్పుడు ఏకంగా మైనింగ్ మాఫియా ఫిర్యాదుదారులను ఆదివాసులతోనే హత్య చేసే కుట్రలు పన్నుతున్నారని నరసాపురం దాడి ఘటన ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మీడియా పరంగా తెలియజేశారు. ఆది నుంచి బాధితులు వివక్ష కే గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఐటిడిఏ, రెవిన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలు ఏవి కూడా బాధితుల సమస్యలను సరిగ్గా పట్టించుకోవటం లేదని దానివల్లనే నేడు ఫిర్యాదుదారులు దాడులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గొడవ ఏదైనా క్వారీ అవకతవకలపై ఫిర్యాదు చేసిన పోడియం అరుణ కుమారిని దాడి చేసి చంపటమే పంచాయతీ లక్ష్యం అని, అందుకే ఫిర్యాదురాలని అనేక కోణాలు రెచ్చగొడుతూ గొడవ జరిగేలా చేసి పథకం ప్రకారమే పంచాయతీ నిర్వహించి విచక్షణ రహితంగా దాడి చేసి హత్యాయత్నం జరిగిందని, జరిగిన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం కూడా బాధితులకు మరింత శాపంగా మారుతుందని ఇప్పటికైనా మైనింగ్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన అన్నారు. దాడి కుట్ర వెనకాల ఎంతటి వారున్నా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఊరికే వదల బోధని చట్టం ఎవరికి చుట్టం కాదని తాము చట్ట ప్రకారమే శాంతియుత మార్గంలోనే తమ న్యాయ పోరాటాన్ని బాధితులు తరఫున కొనసాగిస్తామని, ఎవరికి అన్యాయం జరిగిన ఆదివాసి సంక్షేమ పరిషత్ వారికి అండగా ఉంటుందని, ఈమధ్య కొంతమంది ప్రజల పక్షాన నిష్పక్షపాతంగా, శాంతియుత మార్గంలో ఆదివాసి సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ పై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు

# పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటున్న అధికారి..మహేష్ నాయక్.

మాకొడికి పాఠశాల అభివృద్ధికై తన వంతు సాయంగా రూ.50,000/-విరాళం.

పని ఒత్తిడిలో ఉన్నా పుట్టిన ఊరిని,చదువుల బడిని మర్చిపోని మహేష్ నాయక్ కి ధన్యవాదాలు.





**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 11,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** శెట్టూరు మండలం మాకొడికి గ్రామం పాఠశాల అభివృద్ధికై నేడు నేనున్నానంటూ ముందుకొచ్చాడు.మాకోడికి తాండా కు చెందిన యువకుడు మహేష్ నాయక్.ఉన్నత చదువులు చదివి,మంచి ఉద్యోగంలో స్థిరపడిన వారు తమ గ్రామానికి అండగా నిలిస్తే ఆ ఊరి ముఖచిత్రమే మారుతుంది.సరిగ్గా అదే బాటలో నడుస్తున్నారు.మహేష్ నాయక్.?ప్రస్తుతం హిందూపురం లో హార్టికల్చర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మహేష్ నాయక్,తన గ్రామంలోని పాఠశాల అభివృద్ధి కోసం పెద్ద మనసుతో స్పందించారు.పాఠశాల అవసరాల నిమిత్తం మొత్తం రూ.50,000/- (ఏభై వేల రూపాయలు) విరాళాన్ని పప్రకటించారు.ఈ క్రమంలో తండ్రి చేతుల మీదుగా సాయం అందిస్తూ,?మహేష్ నాయక్ ప్రకటించిన విరాళంలో మొదటి విడతగా రూ.30,000/- (ముప్పై వేల రూపాయలు) మొత్తాన్ని ఆయన తండ్రి శంకర్ నాయక్ గారు పాఠశాలకు అందజేయడం జరిగింది.ఉపాధ్యాయులు మరియు గ్రామస్తుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారికి ఈ మొత్తాన్ని అందించారు.అభివృద్ధికి భరోసాగా,?మిగిలిన రూ.20,000/- మొత్తాన్ని కూడా రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధి పనుల కోసం అందజేస్తామని మహేష్ నాయక్ హామీ ఇచ్చారు.ప్రభుత్వ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే,సామాజిక బాధ్యతతో సొంత ఊరి బడికి సాయం చేస్తున్న మహేష్ నాయక్ గారిని గ్రామస్తులు,ఉపాధ్యాయులు అభినందించారు.

# తలారి రంగయ్యకు కృతజ్ఞతలు తెలిపిన కుందుర్పి మండల కన్వీనర్,పార్టీ నాయకులు.

### వైఎస్ఆర్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి.....తలారి రంగయ్య.

### తలారి రంగయ్యను ఘనంగా సన్మానించిన వైసీపీ నాయకులు.



**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 11,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు జిల్లా కేంద్రంలోని మాజీ పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్త,డాక్టర్ తలారి రంగయ్య గారిని వారి స్వగృహం నందు, జిల్లా అనుబంధ విభాగాలలో నూతనంగా ఎంపిక కాబడిన కొందరు పార్టీ నాయకులు,మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాలు బొకేలతో,ఘనంగా సన్మానించిన వైసీపీ నాయకులు.ఈ క్రమంలో కుందుర్పి మండల వైసీపీ కన్వీనర్,హనుమంత రాయుడు గారిని కూడా సమన్వయ కర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు సమక్షంలో సన్మానించడం జరిగింది.ముఖ్యంగా కుందుర్పి మండలనికి సంబంధించి నూతనంగా నియమించిన వార్డ్ సభ్యులు,వివిధ అనుబంధ విభాగల అధ్యక్షులు,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,పరిశీలకులు, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పార్ట్ కోసం పనిచేసి అందరితో అనుసంధానంగా ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై రంగయ్య దిశానిర్దేశం చేశారు.కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు గాను గ్రామాల వారీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి పార్టీ కమిటీలతో పాటు అనుబంధ విభాగాలైన యువజన,విద్యార్థి ,మహిళ,మైనార్టీ,బీసీ,ఎస్సీ,ఎస్టీ,ట్రేడ్ యూనియన్,సోషల్ మీడియా కమిటీలను గడువులోగా నియమించాలని తెలియజేశారు.పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసేవాళ్లను గుర్తించి కమిటీల్లోకి తీసుకోవాలని సూచించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తించి అందరి సమన్వయం, భాగస్వామ్యంతో ముందుకెళ్లాలన్నారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందజేశామని,కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రచార ఆర్భాటానికి మాత్రమే పరిమితం అవుతోందన్నారు.19 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని,అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఇందుకోసం సోషల్ మీడియాను ఓ ఆయుధంగా చేసుకోవాలని సూచించారు.అధికార పార్టీ అక్రమాలు,దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు.ఎవరూ వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా సబ్జెక్ట్ పరంగా అధికార పార్టీ నేతలకు కౌంటర్ ఇవ్వాలని స్పష్టం చేశారు.వైఎస్ఆర్‌సీపీ హయాంలో మనం చేసిన అభివృద్ధితో పాటు అందించిన సంక్షేమాన్ని మరోసారి ప్రజలకు గుర్తు చేయాలన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఇందుకోసం పార్టీతో పాటు అనుబంధ విభాగాల కమిటీలు కీలకమని తెలియజేశారు.అందరూ కలిసికట్టుగా పనిచేసి కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయ కర్త,మాజీ ఎంపి.తలారి రంగయ్య వారిని ఎమ్మెల్యేగా గెలిపించి,మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని,నియోజకవర్గాల వాళ్ళకంటే మనమే ముందంజలో ఉంటాము పూర్తి చేయటంలో ముందుంటామని మండల కన్వీనర్ హనుమంత రాయుడు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కుందుర్పి మండల కన్వీనర్, హనుమంత రాయుడు, ఏనుముల దొడ్డి గ్రామ సర్పంచ్, విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు, మఠం. భీమప్ప, జిల్లా వికులాంగుల విభాగం అధ్యక్షులు, కురుబ .పాతలింగ,మేధావి విభాగం అధ్యక్షులు, బాబు మల్లికార్జున ,పోలేపల్లి, వసంత,(డాక్టర్స్ విభాగం,)నూ తనంగా ఎంపిక కాబడిన,వారిలో, గంగాధర్,దేవరాజ్, పాల్గొన్నారు.

## ఇరువైపులా కాలువ విస్తరణ పనులు చేపట్టాలి!



**ఫిబ్రవరి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఇరువైపులా కాలువ విస్తరణ పనులు చేపట్టాలే కానీ ఏక పక్షంగా ఒక వైపు మాత్రమే పనులు చేయడం సరికాదని శ్రీరాములపేట ప్రజలు తెలిపారు. బుధవారం వారు స్థానిక శ్రీరాములపేట లో మురుగునీటి కాలువల పై ఆక్రమణల తొలగింపులో భాగంగా ఒకవైపు మాత్రమే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగింపులు చేయడంతో అభ్యంతరం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఛానల్ 1 కాలువపై ఆక్రమణల తొలగింపు నేపథ్యంలో 2011 లో మున్సిపల్ రెవిన్యూ అధికారులు రెండు వైపులా మార్కింగ్ ఇచ్చారని, కానీ ప్రస్తుతం కుడివైపున వున్న వారి ఇళ్ళు మాత్రమే తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయమై సచివాలయ అధికారులకు తెలిపి, వారిని పరిశీలించాలని కోరినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా అధికారుల ఏకపక్ష ధోరణి వీడి రెండు వైపులా ఆక్రమణల తొలగింపు చేసి కాలువ నిర్మాణానికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భాస్కర్, లక్ష్మీదేవి, నాగిరెడ్డి, సూరి, లక్ష్మీదేవి, రమణారెడ్డి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే మంత్రిని కలిసిన కడప ఎంపీ!



**ఫిబ్రవరి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఢిల్లీ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి కలసి తన లేఖ ద్వారా, వైయస్ఆర్ కడప జిల్లా లోని కమలాపురం లో చెన్నై – ముంబై మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల కోసం, అలాగే మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు కొండాపురం మరియు యర్రగుంట్ల లో నిలుపుదల కోసం , అలాగే జిల్లా లోని రైల్వే సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆయా సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## కమలాపురం పోలీసుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం



**ఫిబ్రవరి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రోడ్డు భద్రతపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ, ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ దస్తగిరి ఎస్సై విద్యాసాగర్. డిగ్రీ కాలేజ్ నుండి సబ్ జైల్ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీ చేసిన విద్యార్థులు. సబ్ జైల్ పెట్రోల్ బంకు వద్ద మానవహారం నిర్వహించిన విద్యార్థులు. వాహనదారులు హెల్మెట్ ధరించాలి, సెల్ఫోన్లో మాట్లాడుతూ ,మద్యం సేవించి వాహనాలు నడపరాదని నినాదాలు. డిగ్రీ కాలేజ్ విద్యార్థులు పోలీసు సిబ్బంది, వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.

## డోన్ లో పండిట్ దీన్ దయల్ వర్ధంతి



**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయనను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సందు వెంకటరమణ మాట్లాడుతూ సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు అందాలంటూ, సుపరిపాలనకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు, ఒక రాజకీయ శాస్త్రవేత్త ఆయన వర్ధంతి రోజున సమర్పణ దివాస్ గా మనం జరుపుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్, డోన్ మండల అధ్యక్షుడు బొంకూరి రవికుమార్, సీనియర్ నాయకులు బొగ్గరపు నటరాజ్ గారు, సురేష్ గారు, నంద్యాల జిల్లా ఐటీ కన్వీనర్ వీరేష్, డోన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆలా శివ ప్రకాష్ డోన్ పట్టణ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.


## అన్నవరం ప్రసాదం కౌంటర్ వద్ద జరిగిన గొడవకు సంబంధించి తీసుకున్న చట్టపరమైన చర్యలు



**ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్: బి .ఎస్ .వి ప్రసాద్ :** ది 08.02.2026 వ తేదీ మధ్యాహ్నం సుమారు మూడు గంటలకు సుమారు పది మంది కుర్రాళ్ళు ప్రసాదం కౌంటర్ వద్ద క్యూ లైన్ లో ప్రసాదం తీసుకునే క్రమంలో ఒక వ్యక్తి తోటి వాదనకు దిగి గొడవపడి పోలీసు వారు వచ్చేలోపు అక్కడి నుంచి పారిపోవడం జరిగింది సదరు విషయం సోషల్ మీడియా ద్వారా సర్కులేట్ అవ్వగా శ్రీ కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందుమాధవ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు వారిని వెంటనే పట్టుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాల మేరకు అన్నవరం పోలీసులు సీసీ కెమెరాలు ద్వారా వారిని పట్టుకుని వారిపై గొడవ చేసినందుకు మరియు ప్రజాశాంతికి భంగం కలిగించినందుకు గాను చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగినది బైండోవర్ చేయడం జరిగినది సదరు పదిమంది వ్యక్తులది కాకినాడ జిల్లా పెదపూడి మండలం గుండ్రేడు గ్రామం ఎవరైనా ఆకతాయిలు ఈ రకంగా గొడవలు చేసిన ఎడల వారిపై కఠిన చర్యలు ఉంటాయని వారు చట్ట పరిధి నుంచి తప్పించుకోలేరని పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ డి శ్రీహరి రాజు గారు మరియు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి సూర్య అప్పారావు అన్నవరం అడిషనల్ ఎస్సై లాలం ప్రసాద్ కేసుని దర్యాప్తు చేశారు

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్

- మార్చి 1వ తేదీతో ముగియనున్న గడువు
- ఆసక్తి గల మహిళలు దరఖాస్తు చేసుకోవాలి
- కన్వీనర్ దున్నా రాధాకృష్ణ




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మందిరంలో మహిళలకు పలు విభాగాల్లో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నామని సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ , మగ్గం , జర్దోషి ,బేసిక్ కంప్యూటర్ ,ఎం.ఎస్ ఆఫీస్ తదితర అంశాలపై ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కొరకు అప్లికేషన్లు సత్యసాయి మందిరం వద్ద అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ అవకాశం మార్చి 1 వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని ,కొన్ని సీట్లు మాత్రమే ఉన్నవని , ఆసక్తి ఉన్న మహిళలకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రిటైర్ అయిన హోం గార్డులకు ఆర్థిక సహాయం -- చెక్కులు అందజేసిన జిల్లా ఎస్పీ



**గుంటూరు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు హోం గార్డులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ బుధవారం నగదు చెక్కులు అందజేశారు.జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోం గార్డులు తమ ఒక రోజు వేతనాన్ని స్వచ్ఛందంగా విరాళంగా సమకూర్చి, రిటైర్ అవుతున్న సహచరులకు ఆర్థిక సహాయంగా అందించడం విశేషమని ఎస్పీ అభినందించారు.రిటైర్ అయిన హోం గార్డుల వివరాలు,హెచ్‌జీ-36 జంగం చిట్టిబాబు -- 1985లో హోం గార్డుగా చేరి సుమారు 44 ఏళ్ల పాటు విశేష సేవలు అందించారు. ఆయనకు హోం గార్డుల విరాళంగా సమకూరిన రూ.2,31,480/- చెక్కును ఎస్పీ అందజేశారు.మహిళా హోం గార్డు మంచాల మేరీ -- 1983లో సేవలో చేరి దాదాపు 40 సంవత్సరాలు విధులు నిర్వహించారు. ఆమెకు రూ.2,21,520/- ఆర్థిక సహాయ చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సహచరుల కోసం హోం గార్డులు చూపిన ఐక్యతాభావం అభినందనీయమని, ఇది సేవా స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు.ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డులకు ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవితం కలగాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా హోంగార్డు విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఆరు లక్షల ఆస్తి నష్టం -- కూలీ పనులకు వెళ్లిన దంపతులకు తీరని దుఃఖం



**ఎటపాక, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం నల్లకుంట గ్రామంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదం స్థానికులను కలవరపరిచింది. గ్రామానికి చెందిన నూప శంకర్ నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి, క్షణాల్లోనే తాటాకుల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.ఆ సమయంలో నూప శంకర్, అతని భార్య రాములమ్మ ఇద్దరూ కూలీ పనుల నిమిత్తం గ్రామం బయటకు వెళ్లినట్లు సమాచారం. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మంటలు వేగంగా వ్యాపించి గృహోపకరణాలు, విలువైన వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. పొరుగువారు గమనించి వెంటనే మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే భారీ నష్టం సంభవించింది.ఈ ప్రమాదంలో సుమారు రూ.6 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ఫ్లెక్సీ మిషన్, కంప్యూటర్, ప్రింటర్ వంటి ఉపాధికి ఆధారమైన యంత్రాలు, బంగారు గొలుసు, దిద్దులు మరియు ఇతర గృహోపకరణాలు మంటల్లో దగ్ధమయ్యాయి. జీవనోపాధికి ఆధారమైన సామగ్రి పూర్తిగా నాశనం కావడంతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది.సమాచారం అందుకున్న గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం తక్షణ సహాయం అందించి బాధితులను ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు ‘విశిష్ట సంఖ్య’ తప్పనిసరి!

రైతు సంతోషమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది.

ప్రతి రైతు బాధ్యతగా తమ పేరును నమోదు చేసుకుని విశిష్ట సంఖ్యను పొందాలి.”

హబీబ్ భాషా, జేడీ, వ్యవసాయ శాఖ.



**ఫిబ్రవరి 11.. ( ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి ) :** జీలుగుమిల్లి మండల కేంద్రంలో దర్భాగూడెం గ్రామంలో రైతుల తో ఏలూరు వ్యవసాయ శాఖ జేడి షేక్ హబీబ్ భాషా, సహాయ వ్యవసాయ సంచాలకులు (కేఆర్ పురం) పీ.జీ. బుజ్జిబాబు మరియు జీలుగుమిల్లి మండల వ్యవసాయ అధికారి కే .గంగాధరం సందర్శించి రైతులకు పలు సూచనలు మరియు రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేడీ గారు మాట్లాడుతూ ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ ఆవశ్యకత, ఆపైమ్స్ యాప్ లో రైతు రిజిస్ట్రేషన్లు మరియు ఈ పంట నమోదు గురించి రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వ పథకాలు పీఎం కిసాన్, పంటల భీమా, అన్నదాత సుఖీభవ మరియు ఇతర పథకాలు కు అర్హత కలిగి ఉన్న రైతులు తప్పని సరిగా ఈ పదకొండు అంకెలు (11) గల (ప్రత్యేక విశిష్ట సంఖ్య) రైతు ఐడీ ను నమోదు చేసుకోవాలని తెలిపారు. పీఎం కిసాన్ పథకానికి ఎవరైనా మిగిలి పోయిన పట్టదారుల అర్హులుగా ఉన్న రైతులు తమకు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఆధార్ కార్డు, పట్టదారు పాసుబుక్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేస్తే ఆయా రైతుల ఆధార్ కు అనుసంధానించబడిన చరవాణి నంబరు కు 11 అంకెల విశిష్ట సంఖ్య వస్తుంది, అదే విధంగా ఆపైమ్స్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా వ్యవసాయ శాఖ నుండు వచ్చు పురుగు మరియు తెగుళ్ల గురించి అప్డేట్ అయిన సమాచారం తెలుసుకోవచ్చు అని అన్నారు. యూరియా మరియు ఇతర ఎరువుల లభ్యత గురించి రైతుల్ని అడిగి తెలుసుకున్నారు. పంటలలో సస్య రక్షణా చర్యలను సేంద్రీయ పద్ధతులతో అవలంబించాలని రైతులను కోరారు, తద్వారా ఖర్చులు తగ్గించుకునేందుకు అవకాశం ఉందని, పర్యావరణాన్ని కాపాడిన వారము అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో గ్రామ ఉద్యానవన సహాయకురాలు మడకం.దీపిక,టీ . సాంబ,దాసరి. జానికిరాంరెడ్డి. మోడియం. ముత్యాలరావు. మడకం. దుర్గారావు. కోర్స. దుర్గారావు. అలవాల. గంగిరెడ్డి. రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు లో లూత్ మేరీ మాత మహోత్సవములు

గుడికి వచ్చిన భక్తులకు పులిహార ప్రసాదం, మజ్జిగ అందించిన బండి అబ్బాయి, మాత బాపిరాజు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు లో వైభవంగా మరియ గిరి మేరీ మాత మహోత్సవాలను కొండమీద ఉన్న మందిరం లో గత.70. బై సంవత్సరాలు గా ప్రార్థనలు పూజలు జరుగుతున్నాయి ఫిబ్రవరి 11,12,13 తారీఖు ల లో నిర్వహిస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిమంది భక్తులు ఈ మహోత్సవానికి చిన్న పిల్లలతో కలిసి కుటుంబాలుగా ప్రార్థన లో పాల్గొంటారు. ఈ మూడు రోజులు పాటు పత్తిపాడు లో కొండ ప్రాంతమంతా విద్యుత్ వెలుగులతో పండగ వాతావరణం నెలకొల్పుతారు. చర్చి ఫాదర్ వచ్చిన భక్తులకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. లూత్ మేరీ మాత పండుగ సందర్భంగా గుడికి వచ్చిన భక్తులకు గత కొన్నేళ్లుగా సొంత ఖర్చులతో పులిహార ప్రసాదాన్ని మజ్జిగను బండి అబ్బాయి, మాతా బాపిరాజు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది.

# గ్రామ పంచాయతీ కార్మికులకు 10 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

**: సిఐటియూ**



**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ మండలం చిన్న మల్కాపురం గ్రామ పంచాయతీ కార్మికులకు 10 నెలలుగా పెండింగ్ ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని పిఎఫ్ అమలు చేయాలని వేతనాలు పెంచాలని టెండర్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ నిధులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,మండల సీనియర్ నాయకులు పి.రామాంజనేయులు,మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం చిన్న మల్కాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర కార్మికులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యము పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు ఎలాంటి బెనిఫిట్స్ లేకుండానే రిటైర్ అవుతున్నారని గ్రామ పంచాయతీలలో పిఎఫ్ వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు మారినప్పుడల్లా తమ బ్రతుకులు మారుతాయని ఎదురుచూస్తున్న కార్మికులకు నిరాశ ఎదురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐ అమలు చేయాలని డిపిఓ జిల్లా కలెక్టర్ తో చర్చించి గ్రామ పంచాయతీ కార్మికులకు పిఎఫ్ అమలు చేసే విధంగా 10 నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు .ప్రతి నెల ఐదో తేదీ లోపు వేతనాలు ఇవ్వాలని వారు అన్నారు. కార్మికులకు గత ఎనిమిది సంవత్సరాలుగా వేతనాలు పెరగడం లేదని రాష్ట్రమంతా ఒకే జీతం చెల్లించడం లేదని కార్మికుల పట్ల ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని కార్మికులకు ముద్దు ముద్దు పేర్లు పెట్టి కరోనాకాలంలో బాగా పనిచేశారని శాలువాలు కప్పి దండలు వేశారు తప్ప వారి జీవితాలు మార్చడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామ పంచాయతీలో మెజార్టీగా దళితులు గిరిజనులు మైనార్టీ బలహీన వర్గాల వారు పని చేస్తుంటారని కాబట్టే ప్రభుత్వాలు వీరి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ప్రచారాల కోసం వందల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సంక్షేమానికి ఎందుకు ఖర్చు పెట్టడం లేదని వారు ప్రశ్నించారు.ఇప్పటికైనా కూటమి ప్రభు త్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక హక్కులు కాల రాసే లేబర్ కోడ్ ల రద్దు కొరకు ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపుని చ్చారు.ఈ మేరకు చిన్న మల్కాపురం గ్రామంలోని రెండవ సచివాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తేజేశ్వర్ రెడ్డి కి సమ్మె నోటీసు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామప ంచాయతీ కార్మికులు వరలక్ష్మి,పుల్లమ్మ,ఎల్లనాగమ్మ, సుంకులమ్మ, లక్ష్మీదేవి,రామలక్ష్మమ్మ,వెంకటరాముడు,లక్ష్మన్న, మద్దయ్య, నాగరాజు, నరసింహ,చలపతి తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల ఒత్తిడి కారణంగానే బైక్ యాత్ర వాయిదా

**ఆర్.ఎస్.ఎఫ్ బైక్ యాత్ర అడ్డుకోవడం దుర్మార్గం**

**ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి**





**ఫిబ్రవరి 11జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి) :** కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, కడప-బెంగళూరు రైల్వే లైన్ పూర్తి చేయాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని జమ్మలమడుగు నుంచి కడప వరకు బైక్ యాత్ర చేయడం కోసం ఆర్ఎస్ఎఫ్ నాయకులుతలపెట్టిన కార్యక్రమాన్ని జమ్మలమడుగుపోలీసులు అడ్డుకోవడం దారుణమని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర కాధ్యక్షుడు ఓబులేసు యాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్సీపి రాష్ట్రకార్యదర్శి రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న నాయకులను అధికార పార్టీ ప్రభుత్వం, పోలీసు అధికారులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో వెనుక బడిన ప్రాంతాలలో ప్రధానమైన రాయలసీమలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి ఫ్యాక్టరీలు, నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు వెంటనే పూర్తి చేయాలని ప్రజాసంఘాల నాయకులు పోరాడుతారని అలాంటి నాయకుల పోరాటాలను అధికార పార్టీ నాయకులు జరుపకుండా నిర్వీర్యం చేయడం హేయమైన చర్య అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రులు తమ పార్టీ అధికారంలోకి వస్తానే కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని చెప్పడం మాటల వరకే పరిమితమైంది తప్ప అమలు జరగడం లేదని తెలిపారు. ఆర్ఎస్ఎఫ్ నాయకులు ఓబులేసు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఉక్కు ఫ్యాక్టరీకి వైఎస్ జగన్ 3 సార్లు టెంకాయ కొట్టారని ఫ్యాక్టరీ నిర్మాణం మాటలకే పరిమితమైంది తప్ప చేతల్లో లేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గతంలో శంకుస్థాపన చేశారని,ఈ ప్రభుత్వంలో నైనా నిర్మాణం పూర్తి చేసి రాయలసీమ లోని లక్షలాదిమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు పోలీసులు అడ్డుపడటం వల్ల ఆర్ఎస్ఎస్ బైక్ యాత్ర వాయిదా వేస్తున్నామని త్వరలోనే తమ డిమాండ్లు పరిష్కరించేందుకు మళ్లీ బైకు యాత్ర కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ నాయకులు ఆర్ సి పి నాయకులు పాల్గొన్నారు.

## మడకశిరలో ఘనంగా జరగనున్న రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలు

**మడకశిర, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 11:** సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మడకశిర పట్టణం మరోసారి రాజకీయ ఉత్సాహంతో కళకళలాడనుంది. ఆంధ్ర రాష్ట్ర ప్రజల అభిమాన నాయకుడు, మడకశిర ముద్దుబిడ్డ, రాజకీయ రారాజు, సింహగిరి సింహం డా॥ నీలకంఠాపురం రఘువీరారెడ్డి 69వ జన్మదిన వేడుకలు ఫిబ్రవరి నేడే గురువారం ఉదయం 10 గంటలకు రాజీవ్ గాంధీ సర్కిల్ (కట్ట మీద) వద్ద ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ఇప్పటికే పట్టణంలో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి ఈ వేడుకలను ప్రజాస్వామ్య ఉత్సవంలా మార్చేందుకు కృషి చేస్తున్నారు. రఘువీరారెడ్డి ప్రజాసేవరఘువీరారెడ్డి రాజకీయ రంగంలో నాలుగు దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తూ, మడకశిర ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. ఆయన నాయకత్వం, ప్రజల పట్ల చూపిన అంకితభావం కారణంగా స్థానిక ప్రజలు ఆయనను “మడకశిర ముద్దుబిడ్డ”గా పిలుస్తారు. ఈ జన్మదిన వేడుకలు ఆయన ప్రజాసేవను గుర్తుచేసే సందర్భంగా నిలవనున్నాయి. వేడుకల ప్రత్యేకతస్థానిక కళాకారుల ప్రదర్శనలు పార్టీ కార్యకర్తలతో పాటు అభిమానుల సాంస్కృతిక కార్యక్రమాలు రఘువీరారెడ్డి సేవలను ప్రతిబింబించే ప్రసంగాలు గురువారం సమయం: ఉదయం 10 గంటలకు స్థలం: రాజీవ్ గాంధీ సర్కిల్ (కట్ట మీద), మడకశిర ఈ వేడుకలు కేవలం జన్మదినం మాత్రమే కాకుండా, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని, రాజకీయ వారసత్వాన్ని ప్రతిబింబించే వేడుకలుగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## అల్లాడుపల్లె వీరభద్ర స్వామి ఆలయంలో ఘనంగా శివరాత్రి ఉత్సవములు



**ఫిబ్రవరి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వైయస్ఆర్ కడప జిల్లా చాపాడు మండలం అల్లాడుపల్లె గ్రామం నందు వెలసిన శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానందు మహా శివరాత్రి ఉత్సవములు అత్యంత వైభవముగా జరుగుచున్నవి. సదరు ఉత్సవాలకు గాను వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనమునకు వచ్చే అవకాశం ఉంది. ఇందులో సామాన్య భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతున్నదని తెలియజేశారు. శ్రీ స్వామివారి ఉత్సవాల యందు ప్రతిదినము శ్రీ స్వామి వారి అభిషేకము తెల్లవారుజామున 3 నుండి 5 గం. వరకు అభిషేక కార్యక్రమములు జరుగును. ఉదయం 7.30 గంటలకు శ్రీ స్వామి వారి దర్శనం ప్రారంభం అగును.వి ఐ పి దర్శనం వారికి మరియు దాతలకు ఉదయం 9 నుంచి 10 సాయంత్రం 5 నుంచి 6 కు వారికి దర్శనం ఏర్పాటు చెసి ఉన్నాము. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించగలరు. భక్తులకు ఉచిత దర్శనం మరియు ప్రత్యేక దర్శనం నిరంతరం కొనసాగును.ఇట్లు శ్రీ వీరభద్ర స్వామి సేవలో శ్యంకర్ బాలాజీ కార్యనిర్వాహణాధికారి/ సహాయ కమిషనర్ కడప మరియు ఆలయ కమిటీ చైర్మన్ పెరుగు వీర నారాయణ యాదవ్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమాలకు భక్తాదులు గ్రామ పెద్దలు పాత్రికేయులు, మీడియా మిత్రులు ధార్మిక సంస్థలు కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే కంటి చూపు పెరుగుతుంది.



**గోపవరం ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి న్యూస్) :** పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే కంటి చూపు పెరుగుతుందని, కంటి వైద్య అధికారి హుస్సే నయ్య అన్నారు. బద్వేల్ పట్టణంలోని బాలుర హై స్కూల్లో బుధవారం జిల్లా అంధత్వ నివారణ సంస్త వారి ఆధ్వర్యంలో, కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా హుస్సేనయ్య, బాలుర హై స్కూల్ హెడ్ మాస్టర్ వెంకటసుబ్బారెడ్డిలు మాట్లాడుతూ, ఆకుకూరలు కాయగూరలు సమృద్ధిగా తినాలన్నారు. బయట పదార్థాలు, పానీపూరి తదితర పదార్థాలను పూర్తిగా మానివేయాలన్నారు. విద్యార్థి దశలో కంటి చూపును మెరుగుపరుచుకోవాలన్నారు. ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ అరిగి రామయ్య, వైద్య సిబ్బంది సుధా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సుమారు 80 మంది విద్యార్థి విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది.

# కుండలేశ్వరంలో మహా శివరాత్రి ఏర్పాట్లను సమీక్షించిన ఆర్.డి.వో మాధవి



**కాత్రేనికోన ప్రజాజ్యోతి :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాత్రేనికోన మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కుండలేశ్వరంలో రానున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లను అమలాపురం ఆర్డీవో మాధవి పరిశీలించారు. ఆలయ ప్రాంగణం, స్నానాల రేవు, భక్తుల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు వంటి ప్రధాన ప్రాంతాలను ఆమె సందర్శించి పరిస్థితిని అంచనా వేశారు. మహాశివరాత్రి పర్వదినం రోజున కుండలేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు సుమారు లక్షమంది వరకు భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్న నేపథ్యంలో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్డీవో మాధవి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమబద్ధమైన దర్శన ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రత్యేకంగా స్నానాల రేవు వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచడంతో పాటు, పడవలను కూడా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరించిన ఆర్డీవో, ఆలయ పరిసరాలు, రేవు ప్రాంతం, అన్నదానం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛతను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. చెత్త సేకరణకు ప్రత్యేక బృందాలను నియమించి, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, వైద్య శిబిరాలు, అత్యవసర సేవలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలపై కూడా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆమె అధికారులకు తెలిపారు. భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా మహాశివరాత్రి ఉత్సవాలను జరుపుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో మాధవి స్పష్టం చేశారు.తసిల్దార్ రవి కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు డీసీ చైర్మన్ ఆకాశం శ్రీనివాస్,మార్గదర్శి త్సవటపల్లి నాగేంద్ర రావు నాయకులు దంగ్రుప్రోలు సత్యం బొమ్మిడి లింగేశ్వర రావు పీఎస్ ఎన్ రాజు, గంగమల్ల వీరభద్ర రావు,ఎంపీడీవో బి రాజేశ్వర రావు, సిఐ ఎం మోహన్ కుమార్, ఎస్ ఐ అవినాష్ ఏఈలు శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం రమేష్, వైద్యాధికారి పి నీలిమ కుండలేశ్వరం దేవస్థానం ఈవో కొర్లపాటి సూర్య వెంకట దుర్గా సొసైటీ చైర్ పర్సన్ గంగమల్ల రవి కుమార్,డిప్యూటీ ఎంపీడీవో నున్న శంకర్ నారాయణ,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్ కే దుర్గా,

## దేశ వ్యాపిత సమ్మెకు ఏపీటిఎఫ్ మద్దతు

**- తమ న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నేడు దేశ వ్యాప్త సమ్మె**

**- ఏపీటీఎఫ్ మండల శాఖ**


**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాలు , రైతు సంఘాలు సంయుక్తంగా నేడు 12 వ తేదీ గురువారం నాడు పిలుపునిచ్చిన దేశ వ్యాప్త సమ్మెకు ఏపిటిఎఫ్ తమ మద్దతు ప్రకటించిందని పొందూరు ఏపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు మొగదాల రమణారావు ,ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి శ్రీనివాస్ రావు , రాష్ట్ర కౌన్సిలర్ దండా శ్రీనివాస రావు , ఏపిటీఎఫ్ సీనియర్ నాయకులు కోరుకొండ విజయ్ కుమార్ ,దుంపల శ్రీనివాస్ రావు తెలిపారు. .ప్రభుత్వం తీసుకువచ్చిన విధానాలు తమ హక్కులను హరించే విధంగా ఉన్నాయని ఆందోళ వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను ఏర్పాటు చేశారని ,కార్మిక హక్కులను పునరుద్ధరించాలని ,పి.ఎఫ్.ఆర్.డి. ఏ చట్టాన్ని రద్దు చేయాలని ,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ,వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెకు మద్దతు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చిందన్నారు. ఏపీటిఎఫ్ నాయకులు , కార్యకర్తలు , ఉపాధ్యాయులు ఈ సమ్మె సందర్భంగా జరిగే ర్యాలీలో ,సమావేశంలో పాల్గొనున్నారని తెలిపారు.

## రెడ్డి పేటలో ఎన్.ఎస్.ఎస్ శిబిరం




**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.మధుసూదన్ రావు నేతృత్వంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ దామోదర్ .రవి ఆధ్వర్యంలో మండలం రెడ్డి పేట పంచాయతీలో ఎన్ .ఎస్.ఎస్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ కె .సూర్యరావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దామోదర్ రవి మాట్లాడుతూ వారం రోజులు పాటు నిర్వహించే ఈ ఎన్. ఎస్. ఎస్ శిబిరంలో గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ,ప్రత్యేక వైద్య శిబిరాలు, గ్రామ సమస్యలపై సర్వే ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై వాలంటీర్లు ప్రచారం చేయడ ద్వారా ప్రజల్లో అవగాహన పెరుగుతుందన్నారు.తొలి రోజున గ్రామ సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వాసు దేవరావు ,ఐక్యూసీ కోఆర్డినేటర్ సూర్య రావు , బోధన ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయసేవా అవార్డు అందుకున్న బాలస్వామి




**పోరుమామిళ్ల - ప్రజాజ్యోతి న్యూస్:** ఉత్తమ జర్నలిస్ట్ గాశ్రీఅల్లూరిసీతా రామరాజుజాతీయసేవాపురస్కార అవార్డునురిపబ్లికన్ పార్టీఆఫ్ఇండి యా జాతీయకార్య దర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, ప్రముఖ సినీ హీరోయిన్ఉప్పలపాటిసంధ్యా,సినీ హీరోకొప్పిశెట్టిచంటి,వ ందర్ సొసైటీ పౌండర్ మల్లాదిప్రసాద్ రావుచేతు లమీదుగాగుడిమేబాలస్వామిఅందుకున్నారు. బుధవారంవిజయవాడలోనిహ నుమంతారాయగ్రంథాలయంలోఅంతర్జాతీయగుర్తింపుపొందినమదర్ సొసైటీఆధ్వర్యంలోసేవ లుఅందించిసేవాకార్యక్రమాలుచేసినసేవలన ుగుర్తించిజాతీయపురష్కారాలుప్రదానంచేశారు. ఈసందర్భంగాజర్నలిజంలోఅనేకదినపత్రికలలో,ఎలక్ట్రానిక్ మీడియారంగం లోసుదీర్ఘకాలంగా30 సంవత్సరాలపాటుప్రజాసమస్యలపైఎన్నోకథనాల ను రాసి అధికారులలో కదలిక లుతెచ్చిపరిష్కారంచూపడమేకాకుండా, ప్రజాసమస్యలపై కళంతో నిరంతరంపోరాటంచేస్తూ, మరొకప్రక్కఎరుకల,యానాదుల కుటుంబా లకు అండగా నిలిచిఎన్నో సేవలు అందిస్తూ,అభా గ్యులకు నేనున్నా నంటూ సేవలు అందిస్తున్నగుడిమే బాలస్వామి సేవలనుగుర్తించిజాతీ యసేవా పురష్కార అవార్డును ప్రదానం చేశారు.ప్రస్తుతం గుడిమే బాలస్వామిజ్యోతిదినపత్రిక ప్రతినిధిగాపనిచేస్తున్నారు .ఈసందర్భంగాసేవలను మదర్ సొసైటీ పౌండర్ మల్లాది ప్రసాద్ రావు కొనియాడారు.ఈసందర్భంగాబాలస్వామిమాట్లా డుతూ సముద్రానికి అల ఎంత అందమో..సేవకునికి అవార్డులు, పురష్కారాలుఅంతేఅందమన్నారు.ఈపురష్కారం నాకు మరింత భాద్యతలు పెంచిందన్నారు.నా కలం పేదవానికి వెన్నుదండుగానిల బడటంనాధర్మమన్నారు.పేదవానికి ఆకలి తీర్చడంలో తనవద్ద లేక పోయినఇతరుల తోనైనపెట్టించేవాడేనిజమైనసేవకుడుఅన్నారు.ఈసందర్భంగారాజకీయ నాయకులు, సినిప్రము ఖులు ,సామాజికసేవకులు,అవార్డు గ్రహీతలు,బంధుమిత్రు లు అందరిసేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సురేంద్ర బాబు, జబర్దస్త్ పంచ్ ప్రసాద్ సతీమణి సునీత ప్రసాద్,వెంట్రపడ్డవీరాంజనే యులు,సినీ డైరెక్టర్ పరకోటిబాలా జీ,మానవ హక్కుల సంఘం అధ్య క్షుడుబొడ్డపాటిదాసు,హెల్ప్ ఫౌండే షన్ పౌండర్ కంచర్ల బుల్లిబాబు, సినీ నటుడు మూసా అల్లిఖాన్, మెడిది వెంకటేశ్వరరావు,సినీ పొడ్యూసర్ ఎస్.కె.జలీల్, తదితరులు పాల్గొన్నారు

## బీసీ లకు 44 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



**పామూరు ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి:** బీసీ లకు 44 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ నాయకులు డిమాండ్ చేసారు.స్థానిక పామూరు డిపో సెంటర్ లో డా,, బి ఆర్ అంబేద్కర్, జ్యోతి రావు పూలె, బాబు జాగతజీవన్ రావు, విగ్రహాలకి పూలమాల వేశారు. అలాగే బీసీవై పార్టీ ఆధ్వర్యంలో జరిగే బీసీ సింహగర్జన పోస్టరను మార్కాపురం జిల్లా కన్వీనర్ సిరిమామిళ్ళ నరేంద్ర బాబు ఆధ్వర్యంలో పలువురు ఆవిష్కరించారు. జిల్లా కన్వీనర్ నరేంద్ర బాబు మాట్లాడుతూ ఈ నెల 22న విజయవాడ, గుంటూరు హైవే సమీపంలో నాగార్జున యూనివర్సిటీ ఎదురు మైదానంలో జరిగే బీసీ సింహాగర్జన సమావేశానికి బీసీలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ నాయకులు పామూరు మండలం యువ నాయకులు కిషోర్ యాదవ్, దొడ్డ వెంకట రత్నం, చేనిబోయిన, వెంకటేశ్వర్లు, అట్లూరి పేతురు, మీసాల శివ, కిరణ్, మోడీ నరేంద్ర పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలకు నగదు సాయం...

### 10 వేల రూపాయలు అందించిన శశికళ కృష్ణమోహన్



**హోళగుంద, ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండలం కేంద్రంలోనీ సోమేశ్వర దేవాలయం నందు బుధవారం శివస్వాములు నిర్వహించిన సామూహిక వివాహాల్లో ముఖ్య అతిథిగా వైసిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామూహిక వివాహాల్లో ఒక్కటైన నవదంపతులను ఆశీర్వదించారు.సామూహిక వివాహాల నిర్వహణకు రూ.10,000/- నిర్వహణ కమిటీకి అందచేశారు.దేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాముల ఇరుముడి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా -- పెనుగొండ పోలీసు సబ్ డివిజన్





**మడకశిర, ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పెనుగొండ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో చోరీలు, చైన్ స్నాచింగ్ కేసుల్లో నిందితులుగా ఉన్న 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఒకరు మోస్ట్ వాంటెడ్ నిందితుడు నూర్ ముజామిల్, మిగతా 8 మంది కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా పావగడ ప్రాంతానికి చెందిన అరుణ్ కుమార్ ముఠా సభ్యులు.కేసు వివరాలు నూర్ ముజామిల్ గోరంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసుల్లో నిందితుడు. అతని వద్ద నుంచి 13 తులాల బంగారం, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం. అరుణ్ కుమార్ ముఠా మడకశిర మార్కెట్, పెనుగొండ మార్కెట్, మడకశిర రూరల్ పరిధిలో 25 కేసుల్లో నిందితులు.వీరి వద్ద నుంచి 27 తులాల బంగారం రికవరీ. ఆగలి (3), గుడిబండ (4), కియా (1), మడకశిర రూరల్ (13--14), రొద్దం, పెనుకొండ, సోమందేపల్లి, పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలో 10 కేసుల్లో నిందితులుగా ఉన్నారు. వీరు ప్రధానంగా చైన్ స్నాచింగ్ మరియు ఇళ్లలో రాత్రివేళల్లో చోరీలు చేశారు. పోలీసుల చర్యలుమూడు ప్రత్యేక బృందాలు ఈ ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించాయి. మొత్తం 40 తులాల బంగారం, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం. కేసు వివరాలను జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపిఎస్ , పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప, సిఐలు రాఘవన్, శేఖర్, రాజ్ కుమార్ మరియు ఇతర సిబ్బందితో కలిసి మీడియాకు వెల్లడించారు.

## రాజకీయంగా జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక తప్పుడు ఆరోపణలు

- కుల ,మతాలను తీసుకువచ్చి రాజకీయాలని కలుషితం చేస్తున్న చంద్రబాబు
- ప్రజలను మబ్బె పెట్టే ప్రయత్నాలు మానుకోవాలి
- రాష్ట్రంలో చేసిన అభివృద్ధి లేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కూటమి
- చేసిన తప్పుని ఒప్పుకుని క్షమాపణ చెప్పాలి
- వైసిపి నియోజకవర్గ ఇంచార్జి చింతాడ రవికుమార్



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**రాజకీయంగా జగన్మోహన్ రెడ్డిని ,వైఎస్సార్సీపీ పార్టీని ఎదుర్కునే సత్తా లేక కూటమి ప్రభుత్వం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆమదాలవలస నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ తిరుమల లడ్డూ లో జంతువుల కొవ్వు కలవలేదని సిట్ నివేదికలు స్పష్టం చేయడంతో అబద్ధాన్ని నిజం చేసేందుకు కూటమి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మొన్నటి వరకు జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేసిన కూటమి నాయకులు ఇప్పుడు కెమికల్స్ తో కూడిన నెయ్యిని వాడారని ఆరోపణలు చేయడం తగదు అన్నారు. దేశ చరిత్ర లోనే ఇది అత్యంత దారుణమని తెలిపారు. కేవలం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై హిందువుల్లో వ్యతిరేకత పెంచాలన్న ఉద్దేశ్యంతోనే చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. సంవత్సర కాలంగా అభివృద్ధి పై దృష్టి సారించకుండా ప్రజలను మబ్బె పెట్టేందుకు చూస్తున్నారన్నారు. చేసిన అభివృద్ధి ఏమి లేక డైవర్షన్ పాలిటిక్స్ కు చంద్రబాబు లేవనెత్తారన్నారు. పట్టువస్త్రాలు సమర్పించకుండానే అలిపిరి వద్దనే చంద్రబాబుకు వెంకటేశ్వర స్వామి బుద్ధి చెప్పిన మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి కులాన్ని ,మతాన్ని తీసుకువచ్చి రాజకీయాలని కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. చేసిన తప్పు ఒప్పుకుని.ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టించిన కూటమి ప్రభుత్వానికి త్వరలోనే కాలమే బుద్ధి చెప్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్జ మండల పార్టీ అధ్యక్షులు కండాపు గోవింద రావు ,సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు బెవరా మల్లేశ్వర రావు , జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వర రావు , ఆమదాలవలస ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్,దుంపల శ్యామల రావు ,ఆమదాలవలస మండల పార్టీ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాస్ రావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతాడ సత్యప్రసాద్ ,పొందూరు మండల పార్టీఅధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి వైకుంఠ పురం సరోనాచ్ బి సత్యం, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# మూడు కార్పొరేషన్లుగా మహానగరం


**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగర పాలనలో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. పాలనా సౌలభ్యం, అధికార వికేంద్రీకరణ లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను మూడు కార్పొరేషన్లుగా విభజించింది. ఈ మేరకు బుధవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పునర్వ్యవస్థీకరించిన జీహెచ్ఎంసీతో పాటు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (అఓఅ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఓఓఅ) పేరుతో రెండు కొత్త సంస్థలను ఏర్పాటు చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.నగర జనాభా, విస్తీర్ణం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, జవాబుదారీతనాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. జీహెచ్ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 3(1) ప్రకారం ఈ విభజన ప్రక్రియను పూర్తి చేశారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఉత్తర్వులపై సంతకం చేశారు.ప్రభుత్వం మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమించింది. ప్రస్తుత జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఉన్న ఆర్.వి. కర్ణన్‌ను అదే పదవిలో కొనసాగించింది. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్లుగా పనిచేస్తున్న జి. సృజనను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, టి. వినయ్ కృష్ణారెడ్డిని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించింది. ఈ మూడు కార్పొరేషన్ల మధ్య సమన్వయం కోసం జయేష్ రంజన్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ మరో ఉత్తర్వు జారీ చేసింది.కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ల పరిధిని జోన్ల వారీగా స్పష్టంగా నిర్వచించారు.

జీహెచ్ఎంసీ: శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు.

సైబరాబాద్ కార్పొరేషన్: శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు.

మల్కాజ్‌గిరి కార్పొరేషన్: మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఎల్.బి. నగర్ జోన్లు.

విభజన నేపథ్యం



గత ఏడాది డిసెంబర్‌లో 27 చుట్టుపక్కల పట్టణ స్థానిక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో దాని పరిధి సుమారు 2,000 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ఈ నేపథ్యంలో వార్డుల సంఖ్యను 150 నుంచి 300కు, సర్కిళ్ల సంఖ్యను 30 నుంచి 60కి పెంచుతూ డిలిమిటేషన్ ప్రక్రియ చేపట్టారు. పెరిగిన పరిధికి అనుగుణంగా పాలనను సులభతరం చేసేందుకే తాజాగా ఈ మూడు కార్పొరేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొత్తం 60 సర్కిళ్లలో జీహెచ్ఎంసీకి 30, సైబరాబాద్‌కు 16, మల్కాజ్‌గిరికి 14 సర్కిళ్లను కేటాయించారు.ఈ విభజనతో మూడు కార్పొరేషన్లు ప్రత్యేక చట్టబద్ధ సంస్థలుగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కాగా, సైబరాబాద్ నూతన కమిషనర్‌గా జి. సృజన ఇప్పటికే బాధ్యతలు స్వీకరించారు. ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం కావడంతో పాటు, స్థానిక సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

# 'డిజిటల్ అరెస్ట్' పేరుతో రూ.1.07 కోట్ల మోసం

**ఢిల్లీ ముఠాను పట్టుకున్న హైదరాబాద్ పోలీసులు**

**మోసానికి సహకరించిన ఢిల్లీకి చెందిన ముగ్గురు సభ్యుల అరెస్ట్**

**ముంబై పోలీసులమంటూ బెదిరించి డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్లు**

**అమాయకుల బ్యాంకు ఖాతాలను వాడుకొని మోసాలకు పాల్పడుతున్న ముఠా**

**అపరిచితులకు బ్యాంకు ఖాతాలు ఇవ్వొద్దని పోలీసుల హెచ్చరిక**



డిజిటల్ అరెస్ట్ పేరుతో నగరానికి చెందిన ఒక వ్యక్తిని భయపెట్టి రూ.1.07 కోట్లు కాజేసిన సైబర్ మోసంలో కీలకపాత్ర పోషించిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ డీసీపీ వి. అరవింద్ బాబు తెలిపారు. నిందితులు ఢిల్లీకి చెందినవారని, వీరు మోసగాళ్లకు బ్యాంకు ఖాతాలను సరఫరా చేస్తూ ఈ నేరానికి సహకరించారని ఆయన వెల్లడించారు.ఇటీవల నగరానికి చెందిన బాధితుడికి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు తాము ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని పరిచయం చేసుకున్నారు. అతని ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌పై మనీ లాండరింగ్ కేసు నమోదైందని, వెంటనే అరెస్ట్ చేస్తామని బెదిరించారు. విచారణ పేరుతో "డిజిటల్ అరెస్ట్" చేసి, పలు దఫాలుగా రూ.1.07 కోట్లను వేర్వేరు బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్నారు.బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, డబ్బు బదిలీ అయిన ఖాతాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. మొదట దీపక్, ప్రశాంత్ కుమార్ అనే ఇద్దరు ఖాతాదారులను అరెస్ట్ చేశారు. వారిచ్చిన సమాచారంతో, ఈ మోసానికి బ్యాంకు ఖాతాలను సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారులు గుర్దీప్ సింగ్, హర్‌ప్రీత్ సింగ్, కుమార్ మోహిత్‌లను ఢిల్లీలో అరెస్ట్ చేశారు. ఈ ముఠా ఢిల్లీ, జైపూర్ వంటి నగరాల్లోని హోటళ్లలో ఉంటూ, డబ్బు అవసరం ఉన్నవారికి కమీషన్ ఆశ చూపి వారి బ్యాంకు ఖాతాలను సేకరించి మోసాలకు వాడుతున్నట్లు తేలింది. వీరికి గుజరాత్, కేరళ, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల్లో జరిగిన సైబర్ నేరాలతోనూ సంబంధాలున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ సందర్భంగా డీసీపీ అరవింద్ బాబు మాట్లాడుతూ, "అపరిచితులకు కమీషన్ ఆశతో బ్యాంకు ఖాతాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీ, ఆధార్ వంటివి ఎవరితోనూ పంచుకోవద్దు" అని ప్రజలను హెచ్చరించారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,